


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 08 ఏప్రిల్ 2022 సంపుటి: 03 సంచిక: 205 పేజీలు: 4 వెల: రూ 3-00


## వలంటీర్లు ఉద్యోగులు కాదు.... గొప్ప సేవకులు



విజయవాడ, ఏప్రిల్ 7, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్‌లో లంచాలు లేని వ్యవస్థను తీసుకురావాలని స్వప్నాన్ని చూశాం.. ఇందులో భాగంగా రాష్ట్రంలో గొప్ప వ్యవస్థ నడుస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని గ్రామ వలంటీర్ వ్యవస్థ వైపు.. ఇప్పుడు దేశం మొత్తం చూడడం గర్వంగా ఉందన్నారు. గురువారం పల్నాడు జిల్లా నరసరావుపేటలో నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమ సభలో పాల్గొని.. అత్యుత్తమ సేవల అందించినవారికి ప్రోత్సాహంగా సన్మానించారు. అవార్డుతో పాటు నగదు బహుమతిని అందించారు సీఎం జగన్.కొత్తగా ఏర్పాటైన పల్నాడు జిల్లా.. అందునా జిల్లా కేంద్రం నరసరావుపేట నుంచి వలంటీర్ వ్యవస్థ అనే సేవా భావానికి సెల్యూట్ చేస్తున్నామని చెప్పారు సీఎం వైఎస్ జగన్. వివక్ష, అవినీతిలకు తావులేకుండా, కులమతరాజకీయాలను పట్టించుకోకుండా ఒక వ్యవస్థ కోసం కల గన్నామన్నారు. రాష్ట్రంలో వలంటీర్ వ్యవస్థ ద్వారా ఆ కల సాకారమైందని ప్రశంసించారు. వలంటీర్ వ్యవస్థ దేశంలోనే గొప్ప వ్యవస్థగా రూపుదిద్దుకుందని సీఎం స్పష్టం చేశారు. లాభాన్ని పట్టించుకోకుండా.. సేవే పరమావధిగా వలంటీర్లు ముందుకు సాగుతున్నారంటూ సీఎం జగన్ గుర్తు చేశారు. ఎంత వస్తుందని లెక్క వేసుకోకుండా.. ఎంత సేవ చేస్తున్నామనే వాలంటీర్లు చూస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పని చేస్తున్న మహా సైన్యానికి సెల్యూట్ అంటూ.. సచివాలయం వంటి గొప్ప వ్యవస్థ రాష్ట్రంలో నడుస్తోందని సీఎం జగన్ ప్రశంసించారు.వలంటీర్ వ్యవస్థ ద్వారా 33 రకాల సేవలను ప్రతీ ఇంటికి అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 2 లక్షల 60 వేలమంది వలంటీర్లు.. లక్షల మందికి పైగా లబ్ధిదారులకు సేవలు అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు సీఎం జగన్. ఏ పథకమైనా వివక్షకు తావు లేకుండా వలంటీర్లు సేవలు అందిస్తున్నారని, వలంటీర్లు అంటే గొప్ప సైనికులు, గొప్ప సేవకులని ప్రశంసలు గుప్పించారు. ఈ సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం తరపున చిరుసత్కారం అందజేస్తున్నామని చెప్పారు సీఎం వైఎస్ జగన్. దిశ వంటి చట్టాలు, దిశ యాప్ ల వలన ఫోన్ పట్టుకొని చెల్లెమ్మలు ధైర్యంగా బయటకు వెళ్లగలుగుతున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ క్యాలెండర్ గురించి ప్రజలకు వాలంటీర్లు వివరిస్తున్నారు. ప్రభుత్వ అందించే పథకం ప్రజలకు చేరువవుతుందన్నారు. దేశమే మన సేవల్ని అభినందిస్తుంది. ప్రభుత్వం అందిస్తున్న చిరు సత్కారం ఈ రోజు నుండి మొదలవుతుందని సీఎం తెలిపారు. వాలంటీర్లు ఉద్యోగం కాదు.. గొప్ప సేవ చేస్తున్నారు. సేవలకు ప్రోత్సాహంగా సన్మాన కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. సేవా మిత్ర కింద పదివేలు, సేవా రత్న కింద ఇరవై వేలు, సేవా వజ్ర కింద ముప్పై వేల నగదు అందిస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.

మోడీ సోఫా క్రింద ఉన్నారా... జగన్ ఫైర్

విపక్షాలపై ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. పల్నాడు జిల్లా నరసరావుపేటలో గ్రామ, వార్డు వాలంటీర్ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ? చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఓ దొంగల ముఠా.. ఈ దొంగల ముఠా హైదరాబాద్‌లో ఉంటూ సర్కార్ పై తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు.. వాళ్లంతా మనుషుల రూపంలో ఉన్న దెయ్యాలు అని పేర్కొన్న సీఎం జగన్.. గతంలో దోచుకుని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆరోపించారు.. ఢిల్లీకి



వెళ్లా.. గంట సేపు ప్రధాని మోడీతో సమావేశం అయ్యా.. మంచి వాతావరణంలో సమావేశం జరిగింది.. అయితే చంద్రబాబు, దత్త పుత్రుడు (పవన్)? ప్రధాని మోడీ? జగన్‌కి క్లాస్ పీకారని ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. వాళ్లెవరైనా మోడీ సోఫా కిందనో నా సోఫా కిందనో ఉన్నారా? అంటూ సెటైర్లు వేసిన సీఎం.. ఈ రకమైన మాటలు, దుష్ప్రచారం చూస్తుంటే నాకేమనిపిస్తుదంటే అసూయకు మందు లేదు అనిపిస్తుందని ఎద్దేవా చేశారు.ఇక, అసూయ పడితే బీపీ లొస్తాయి, గుండె పోటు లొస్తాయి. త్వరగా టికెట్ తీసుకుంటారు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు సీఎం వైఎస్ జగన్.. మరోవైపు, మారీచుడితో యుద్ధం చేస్తున్నాను అంటూ పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించని జగన్.. ఏ పార్టీతో కావాలంటే ఆపార్టీతో కలుస్తారు.. ఎప్పుడు కావాలంటే అప్పుడు విడిపోతారు.. చుట్టం వచ్చినట్లు రాష్ట్రానికి వస్తారు.. విడివిడిగా పోటీ చేస్తే ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలుతుందనుకుంటే విడివిడిగా పోటీ చేస్తారని మండిపడ్డారు. తమకిష్టం లేని పార్టీ ప్రభుత్వం ఉంటే కలిసి పోటీ చేసి ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చూస్తారని.. గజ దొంగలు ముఠా? అధికారం తప్ప వేరే అజెండా లేదన్నారు.. వాళ్లు చెప్పే మాటలు వినొద్దు, దుష్ప్రచారం నమ్మెద్దు.. మంచి జరిగితే జగన్‌ను నమ్మండి? కానీ, చంద్రబాబును, దత్త పుత్రుడు (పవన్ కల్యాణ్)ను మాత్రం నమొద్దు అని సూచించారు.

## సీఎం వైఎస్ జగన్ అధ్యక్షతన
# ఏపీ కేబినెట్ భేటీ




తాడేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయంలో గురువారం మంత్రి వర్గసమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ భేటీలో 36 అంశాలపై చర్చించనున్నారు. వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం, మిల్లెట్ మిషన్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలపనుంది.కొత్త రెవెన్యూ డివిజన్లలో మార్పులు, 12 పోలీస్ సబ్ డివిజన్లు, 16 పోలీస్ సర్కిళ్ల ఏర్పాటుపై కూడా మంత్రివర్గ చివరి భేటీలో చర్చించనున్నారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై కూడా చర్చించనున్నారు. నూతన మంత్రి వర్గం ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో.. ప్రస్తుత మంత్రి వర్గంతో నిర్వహించే చివరి సమావేశం ఇదే కానుందని వైఎస్సార్‌సీపీ వర్గాలు వెల్లడించాయి. ఈ భేటీ తర్వాత మంత్రులు రాజీనామాలు చేసే అవకాశం ఉంది.

## ఇంత చేస్తున్నా.. ద్వేషించేవాళ్లను ఏం అంటాం?: సీఎం జగన్

నరసరావుపేట: ఏపీలో అవినీతిరహిత, పారదర్శకమైన పాలన అందిస్తున్నామన్న సీఎం వైఎస్ జగన్.. ప్రజాహితమైన ఈ పాలనను ద్వేషించేవాళ్లను ఏమనాలో అర్థం కావట్లేదన్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన వలంటీర్ల సత్కార సభలో ఆయన ప్రతిపక్షాలపై, ఎల్లో మీడియాపై విమర్శలు, చమక్కులు సంధించారు.డిపాజిట్లు దక్కవనే భయం ఎల్లో పార్టీ, దాని అధినేత చంద్రబాబులో స్పష్టంగా కనిపిస్తోందని, అనుబంధంగా ఉన్న పార్టీలోనూ ఆ బాధ కనిపిస్తోందని



అన్నారు సీఎం జగన్. ఎల్లో మీడియాలో సైతం ఆ బాధ, ఏడ్పు స్పష్టంగా చూపిస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వం దోచుకుని రాష్ట్రాన్ని అప్పుల పాలుజేసిందని గుర్తు చేస్తూ.. ఇప్పుడేమో వాళ్లు అబద్ధాలతో తమ ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని సీఎం జగన్ అన్నారు.ప్రస్తుతం రాక్షసులతో, మారీచులతో యుద్ధం చేస్తున్నామన్న ఆయన.. దెయ్యాలు, రక్త పిశాచుల మాదిరి ప్రతిపక్షం–మద్దతు పార్టీలు, అనుబంధ మీడియాలు వ్యవహరిస్తున్నా యన్నారు. ఢిల్లీ పర్యటనలో మోదీగారు జగన్‌కు క్లాస్ పీకారంటూ యెల్లో మీడియాలో కథనాలు వచ్చాయి.. యెల్లో మీడియాగానీ, దానికి అనుబంధం ఉన్నవాళ్లు ఎవరైనాగానీ ఆ టైంలో సోఫాల కిందగానీ దాక్కున్నారా? అంటూ చమత్కరించారు సీఎం జగన్. భవిష్యత్‌లో ఎవరూ ఓటు వేయరన్న భయంవే వాళ్లతో అలాంటి పనులు చేయిస్తోందని అన్నారు. అసూయ మంచిది కాదని, దాని వల్ల నష్టమే తప్ప మంచి జరగదని హితవు పలికారు. దుర్మార్గులు ఇప్పుడు.. ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్న ప్రభుత్వాన్ని విమర్శించడం చోద్యంగా ఉందన్నారు.

## వైద్యులు నిరుపేదల పట్ల సానుభూతితో వ్యవహరించాలి



ఆంధ్రప్రదేశ్ గవర్నర్ మాననీయ బిశ్వభూషణ్ హరిచందన్
ఆంధ్రా హాస్పటల్స్ లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న గవర్నర్
చిన్నారులకు ఉచితంగా గుండె శస్త్ర చికిత్సలు చేస్తున్న తీరు అభినందనీయం

విజయవాడ వైద్యులు పేదల పట్ల సానుభూతితో ఉండాలని, వైద్యం కోసం ఆసుపత్రులకు దాకా రాలేని అణగారిన వర్గాలను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ అన్నారు. నివారించదగినప్పటికీ పర్యావరణ ప్రతికూలతల వల్ల ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 13 మిలియన్లకు మరణాలు సంభవించటం ఆందోళనకరన్నారు. వాతావరణ సంక్షోభం కూడా ఆరోగ్య సంక్షోభమేనని ఇది మానవాళి ఎదుర్కొంటున్న ఏకైక అతిపెద్ద ముప్పు అని గవర్నర్ పేర్కొన్నారు. ఆంధ్రా హాస్పిటల్లో గురువారం జరిగిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలకు గవర్నర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌరవ హరిచందన్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా 2000 మందికి పైగా చిన్నారులకు ఆంధ్రా హాస్పటల్ ఉచితంగా గుండె శస్త్రచికిత్సలను నిర్వహించటం ముదావహమన్నారు. ప్రపంచ ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా ఈ వారంలో మరో 35 సర్జరీలు చేయడానికి ప్రణాళికలు రూపొందించటం అభినందనీయమన్నారు. కరోనా మనకు వైద్య శాస్త్రం యొక్క శక్తిని చూపించినప్పటికీ, ప్రపంచంలోని అసమానతలను, సమాజంలోని బలహీనతలను ఇది బహిర్గతం చేసిందని, ఫలితంగా సమాజ శ్రేయస్సు కోసం సుస్థిర చర్యలు తీసుకోవాల్సిన తక్షణ అవసరం ప్రస్ఫుటం అయ్యిందన్నారు. ఆంధ్రా హాస్పిటల్స్ నిర్వహించిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఆనందాన్ని కలిగిస్తోందని, ఆందోళన కలిగించే నిర్దిష్ట ఆరోగ్య అంశంపై ప్రపంచం దృష్టిని ఆకర్షించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. 1948లో ప్రపంచ ఆరోగ్య సంస్థను సైతం ఇదే రోజు స్థాపించారని గుర్తు చేసారు. కరోనా మహమ్మారి సమయంలో నిబద్ధతతో కూడిన వైద్యుల సేవలు అభినందనీయమన్నారు. ఒక సర్వే ప్రకారం రాష్ట్రంలో ప్రతి సంవత్సరం సగటున 10,000 మంది పిల్లలు పుట్టుకతో వచ్చే గుండె జబ్బులతో ఇబ్బంది పడుతుండగా, వారిలో మూడవ వంతు మంది తగిన వైద్య సదుపాయం అందక తమ తొలి జన్మదినాన్ని జరుపుకోలేకపోతుండటం ఆందోళణ కలిగిస్తుందన్నారు. వైద్య సహాయం అందుబాటులో ఉంటే, ఈ చిన్నారులు ఉజ్వల భవిష్యత్తుతో మంచి జీవితాన్ని గడపగలుగుతారని గవర్నర్ అన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆంధ్రా హాస్పిటల్స్ లో విజయవంతంగా గుండె శస్త్రచికిత్సలు చేయించుకున్న పిల్లలు, తల్లిదండ్రులతో మాట్లాడిన గవర్నర్ వారి ఆనందంలో పాలుపంచుకున్నారు. కార్యక్రమంలో గవర్నర్ వారి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా, ఆంధ్రా హాస్పటల్ ఎండి, ఛీఫ్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ పివి రమణ మూర్తి, సంస్థ డైరెక్టర్, చిన్నారుల సేవల విభాగం అధిపతి డాక్టర్ పివి రామారావు, డాక్టర్ దిలీప్, డాక్టర్ శ్రీమన్నారాయణ, డాక్టర్ విక్రమ్, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'సబ్ కా సాత్... సబ్ కా వికాస్' మా నినాదం: పురందేశ్వరి


శ్రీకాకుళం: జిల్లాలో జలం కోసం గురువారం బీజేపీ ఉత్తరాంధ్ర జనపోరు యాత్ర ప్రారంభించింది. ఈ సందర్భంగా హిరమండలంలో ఏర్పాటు చేసిన బీజేపీ జనపోరు యాత్ర సభలో పురందేశ్వరి మాట్లాడుతూ బీజేపీ ప్రజలకు సేవ చేయటం కోసమే అధికారంలోకి రావాలని భావిస్తుందన్నారు. మిగతా పార్టీలకు బీజేపీకి చాలా వ్యత్యాసం ఉందన్నారు. 'సబ్ కా సాత్... సబ్ కా వికాస్' తమ నినాదమని, ప్రజలు మోదీ నాయకత్వాన్ని విశ్వసించారన్నారు.ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో నాలుగు రాష్ట్రాల్లో ప్రజలు బీజేపీకి అధికారాన్ని ఇచ్చారని పురందేశ్వరి అన్నారు. వైసీపీ ప్రభుత్వం వంశధార నిర్వాసితులను పట్టించుకోవటం లేదని విమర్శించారు. నిర్వాసితులకు న్యాయం చేస్తామని జగన్ పాదయాత్రలో చెప్పారని, అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచిపోయాయని, ఏం న్యాయం



చేశారని ఆమె ప్రశ్నించారు. వంశధార ప్రాజెక్ట్ కోసం భూములు ఇచ్చిన రైతులు వలస వెళ్తున్నారని, మమ్మల్ని ప్రజలు ఆశీర్వదించకపోయినా ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి అంతా కేంద్ర ప్రభుత్వ చలవేనన్నారు. కేంద్రం సహకరించకపోతే ఈ సంక్షేమ పథకాలు ఎలా కొనసాగుతాయని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో పేదల ఇళ్లు నిర్మించి వైసీపీ ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసుకుంటోందని పురందేశ్వరి విమర్శించారు.

## రెండు జిల్లాలకు ఒక డీఐజీ

అమరావతి: జిల్లాల పునర్వ్యవస్థీకరణతో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో రెండు జిల్లాలకు కలిపి ఒక డీఐజీని నియమించారు. పునర్వ్యవస్థీకరణకు ముందు 13 జిల్లాలకు 13 మంది డీఐజీలు ఉండేవారు. గతంలో ఒక జిల్లా బాధ్యతలు చూసిన డీఐజీలు



ఇప్పుడు రెండు జిల్లాల బాధ్యతలు చేపట్టారు. జిల్లా రిజిస్ట్రార్ పోస్టులను మాత్రం 26 జిల్లాలకు సర్దుబాటు చేశారు. వాస్తవానికి జిల్లాల విభజనకు చాలాకాలం ముందు నుంచే పార్లమెంటు నియోజకవర్గాల వారీగా రిజిస్ట్రేషన్ జిల్లాలు ఏర్పాటయ్యాయి.ఒక్కో జిల్లాకు ఒక్కో జిల్లా రిజిస్ట్రార్‌ను (డీఆర్) నియమించారు. కొత్త జిల్లా కేంద్రాల ప్రకారం ఇప్పుడు వారిని సర్దుబాటు చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా రిజిస్ట్రార్‌గా ప్రకాశం జిల్లా మార్కాపురం డీఆర్‌ను నియమించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా డీఆర్‌గా గూడూరు డీఆర్‌ను, బాపట్ల డీఆర్‌గా తెనాలి డీఆర్‌ను, ప్రొద్దుటూరు డీఆర్‌ను అన్నమయ్య జిల్లా డీఆర్‌గా, హిందూపురం డీఆర్‌ను సత్యసాయి జిల్లా డీఆర్‌గా నియమించారు. మిగిలిన పాత జిల్లా కేంద్రాలు, రిజిస్ట్రేషన్ జిల్లాల కేంద్రాల్లో అక్కడి వారినే కొనసాగిస్తూ ఉత్తర్వులిచ్చారు.

# సంపాదకీయం

శుక్రవారం 08 ఏప్రిల్ 2022

## తెరపైకి ఛండీఘడ్

చండీగఢ్ పంజాబ్, హర్యానా రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధాని. దీనిపై మరోసారి వివాదం నెలకొంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కొత్త నిర్ణయమే ఇందుకు కారణమైంది. చండీగఢ్ ఉద్యోగులకు కేంద్రం నిబంధనలు వర్తిస్తాయని తాజా ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడే అసలు నిరసన మొదలైంది. పంజాబ్‌లోని చండీగఢ్‌ను అసెంబ్లీలో చేర్చాలని పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ తీర్మానం చేశారు. అదే సమయంలో, ఛండీగఢ్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని హర్యానా అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసింది. చండీగఢ్ హర్యానాలోని అంబాలా జిల్లాలో భాగమని హర్యానా నాయకులు పేర్కొన్నారు. హర్యానా , పంజాబ్‌లలో చండీగఢ్‌ను రెండు రాష్ట్రాలు తమ సొంతం చేసుకున్నందున విశ్వ ప్రయత్నాలు మొదలుపెట్టాయి. హర్యానా, పంజాబ్‌లకు చండీగఢ్ ఉమ్మడి రాజధానిగా ఎలా మారింది. ఈ నిర్ణయానికి దారితీసిన పరిస్థితులు ఏమిటి? చండీగఢ్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి పంజాబ్ ఎన్ని ప్రయత్నాలు చేసింది? భారతదేశం పాకిస్తాన్ విభజనకు ముందు, పంజాబ్ రాజధాని లాహోర్. లాహోర్ పాకిస్తాన్‌లో భాగమైన తర్వాత 1948 మార్చిలో చండీగఢ్ పంజాబ్ రాజధానిగా ఏర్పాటు అయ్యింది. 1965 వరకు అంతా బాగానే ఉంది. కానీ 1966లో కొత్త రాష్ట్రం ఏర్పాటు చర్చ మొదలైంది. పంజాబ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 1 నవంబర్ 1966న ఆమోదించిన తర్వాత హర్యానా, పంజాబ్ నుండి విడిపోయింది. పంజాబ్ నుంచి హర్యానా ఏర్పడిన తర్వాత ఎవరిని రాజధానిగా చేయాలనే ప్రశ్న తలెత్తింది. ఆ సమయంలో, రెండు రాష్ట్రాల సరిహద్దులో నిర్మించిన ఏకైక నగరం చండీగఢ్. దీంతో రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా ప్రకటించింది అప్పటి కేంద్ర ప్రభుత్వం.చండీగఢ్ రాజధానిగా చేయడానికి సరిహద్దులే కాదు, అనేక ఇతర కారణాలు ఉన్నాయి. ఇది ఒక వ్యవస్థీకృత నగరం. పరిపాలనా వ్యవస్థను రూపొందించడం నుండి రాజధానిని చేయడం వరకు.. ఈ నగరం ప్రతి ప్రమాణానికి అనుగుణంగా జీవించింది. రాజధాని అయిన తర్వాత, ఈ నగరం ఆస్తిలో 60 శాతం పంజాబ్‌కు, 40 శాతం హర్యానాకు వెళ్లాయి. అదే సమయంలో, కేంద్రపాలిత ప్రాంతంగా.. కేంద్రం కూడా ఈ నగరంపై ప్రత్యక్ష నియంత్రణను కలిగి ఉంది. లోక్‌సభలో సమర్పించిన ప్రభుత్వ పత్రం ప్రకారం, చండీగఢ్ రెండు రాష్ట్రాలకు రాజధానిగా ఉన్న కాలంలో, అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ మొదట చండీగఢ్ రెండు రాష్ట్రాలకు రాజధానిగా ఉంటుందని, తరువాత పంజాబ్‌లో విలీనం అవుతుందని చెప్పారు. కానీ ఇది జరగలేదు. ఉపసంహరించుకోవాలని చాలాసార్లు ప్రయత్నాలు చేసినా ఫలితం మాత్రం దక్కలేదు.చండీగఢ్‌ను హర్యానా నుంచి వేరు చేసేందుకు పంజాబ్ అనేక ప్రయత్నాలు చేసింది. ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే అమన్ అరోరా తాజాగా ఈ విషయాన్ని వెల్లడించారు. చండీగఢ్‌ను పంజాబ్‌కు ఇవ్వాలని సభలో ఆరుసార్లు ప్రతిపాదన వచ్చిందని చెప్పారు. ఇది మొదటిసారిగా 18 మే 1967న, రెండవ సారి 19 జనవరి 1970న, మూడవసారి 7 సెప్టెంబర్ 1978న, నాల్గొవసారి 31 అక్టోబర్ 1985న, ఐదోవసారి 6 మార్చి 1986న, ఆరవసారి 23 డిసెంబర్ 2014న. తాజాగా, చండీగఢ్‌ను వెంటనే పంజాబ్‌లో చేర్చాలని పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ విధానసభలో తీర్మానం చేశారు. అటు, చండీగఢ్ తమకే దక్కుతుందని హర్యానా ప్రభుత్వం సైతం గట్టిగానే పట్టుబడుతోంది.

## చివరి ప్రయత్నాల్లో సీనియర్లు

విజయవాడ, ఏప్రిల్ 7 ఏప్రిల్ 11న ఏపీ కేబినెట్ పునర్వ్యవస్థీకరణకు సీఎం కేసీఆర్ ముహూర్తం నిర్ణయించారు. ఆ ప్రకారం ఆయన పనులను చకచకా చక్కబెడుతున్నారు. ముందుగా ప్రకటించినట్లు ప్రస్తుతం కేబినెట్లో ఉన్న పలువురు సీనియర్లకు ఉద్వాసన చెబుతారనే లీకుల్ని సీఎం జగన్ ఇచ్చారు. దాంతో తమ చేతిలో పదవి లేకపోతే పరువు పోయినట్టే అని పలువురు సీనియర్ మంత్రులు తెగ బాధపడిపోతున్నారని అంటున్నారు. మంత్రి హోదాలో తమ తమ జిల్లాల్లో ఓ వెలుగు వెలిగిన వారు ఇప్పుడు 'తీసేసిన మంత్రులు'గా ఎలా తిరగ గలమని, నియోజకవర్గం ప్రజలకు ముఖం ఎలా చూపించాలని కిందా మీదా అవుతున్నారంటున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి పదవుల నుంచి తమకు ఉద్వాసన తప్పదని రూఢి చేసుకున్న కొందరు మంత్రులు ఇన్ డైరెక్ట్ గా కొద్ది రోజులుగా సీఎం జగన్ కు నిరసన, ఆక్రోశం, ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సందర్భాలు ఉన్నాయి. ఒక మంత్రి తాను మంత్రి పదవిలో లేకపోతే 'విశ్వరూపం' చూపిస్తానంటారు. మరో మంత్రి తనకు 'ఇదే చివరి సమావేశం' అంటారు. మరో మంత్రి తనను పదవి నుంచి పీకేసినా.. తమ జిల్లా నుంచి మరెవ్వరికీ కేబినెట్ బెర్త్ కల్పించవద్దంటారు. మరో మంత్రి అయితే.. తనకు పదవి పీకేసి, తన తమ్ముడికి ఇస్తున్నారని బాధగా చెబుతున్నారు. మరో మంత్రి అయితే.. ఇక జగమొండి జగన్ కు ఏమి చెప్పినా వేస్ట్ అనుకున్నారో ఏమో 'రోజా'ను మంత్రి చేయొద్దంటూ మెలిక పెడుతున్నారని తెలుస్తోంది.కొత్త కేబినెట్ కొలువు దీరేందుకు మరి కొద్ది రోజులే మిగిలి ఉండడంతో కొందరు సీనియర్ మంత్రుల 'దింపుడు కళ్లం ఆశ'ను చంపుకోలేక చివరి ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారనే సమాచారం వస్తోంది. కేబినెట్ పునర్వ్యవస్థీకరణలో సీనియర్ మంత్రులు బొత్స సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో పాటు మంత్రులు బాలినేని శ్రీనివాస్ రెడ్డి, బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తదితరులకు ఉద్వాసన తప్పదని పాలక వైసీపీ వర్గాల్లో గట్టిగా ప్రచారం జరుగుతోంది.చివరిసారిగా సీనియర్ మంత్రులు కొందరు సీఎం జగన్ కు రాయబారాలు నడుపుతున్నట్లు ఊహాగానాలు గుప్పుమంటున్నాయి. 'అందితే జట్టు అందకపోతే కాళ్లు' అనే విధంగా కొందరు సీనియర్లు జగన్ ను ప్రత్యక్షంగానో పరోక్షంగానో బతిమాలుకుంటున్నారట. తమను కేబినెట్ లో కొనసాగనిచ్చేందుకు ససేమిరా అని జగన్ అంటే మాత్రం తమ తమ జిల్లాల్లోని తమ వ్యతిరేకవర్గం నుంచి ఎవరికీ మంత్రి పదవి ఇవ్వొద్దంటూ ప్రాధేయపడుతున్నారంటున్నారు. తమకు ఉన్న పోస్టు పోయి.. తమకు వ్యతిరేకవర్గంగా కొనసాగున్న వారిని అందలం ఎక్కిస్తే.. తమ పరిస్థితి ఎంత హీనంగా మారిపోతుందో అనే భయం కొందరు సీనియర్లలో పట్టుకుందంటున్నారు.కొందరు సీనియర్ మంత్రులు తమ ప్రత్యర్థులకు ఇవ్వొద్దని చెబుతుంటే.. మరి కొందరైతే తమను కేబినెట్ నుంచి తప్పిస్తే.. తమ జిల్లాకే చెందిన మరో మంత్రికి ఉద్వాసన చెప్పకపోతే ఎలా అంటున్నారట. కేబినెట్ నుంచి తీసేస్తే ఇద్దర్నీ తీసేయాలని, లేదంటే ఇద్దర్నీ కొనసాగించాలంటూ బాలినేని శ్రీనివాస్ రెడ్డి మెలిక వేస్తున్నట్లు సమాచారం. ఎందుకుంటే ప్రకాశం జిల్లా నుంచే బాలినేని, ఆదిమూలపు సురేష్ మంత్రిగా ఉన్నారు. ఇప్పుడు తనను పీకేసి, ఆదిమూలపు సురేష్ ను కొనసాగించాలనేది సీఎం జగన్ ఉద్దేశంగా ఉందంటున్నారు. అలాంటి నిర్ణయం సీఎం చేయకుండా బాలినేని తన స్థాయిలో పావులు కదుపుతున్నారట. తనను, సురేష్ ను కూడా కేబినెట్ నుంచి తొలగించి,

ఇద్దరూ కొత్తవారికే అవకాశం ఇవ్వాలంటూ ఆయన మరో ప్రతిపాదన కూడా పెట్టారట. ఒక పక్కన తనకు మంత్రి పదవి పోకుండా కాపాడుకునే ప్రయత్నం చేస్తూనే మరో పక్కన బాలినేని మెలికలు పెట్టడం సీఎం జగన్ కు ఇబ్బందిగా మారిందంటున్నారు.నెమ్మదస్తుడిగా పేరు పొందిన ప్రస్తుత ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పేరు కూడా ఉద్వాసన జరిగే జాబితాలో ఉందంటున్నారు. దీంతో ఆయన కూడా పదవిని కాపాడుకునేందుకు చాపకింద నీరులా చివరి ప్రయత్నాలు చేస్తున్నారంటున్నారు.ఏదేమైనా.. కొత్త కేబినెట్ లో ఎవరెవరికి బెర్త్ కన్ఫామ్ చేయాలో సీఎం జగన్ ఇప్పటికే ఒక డెసిషన్ కు వచ్చారని, ఎవరెన్ని యత్నాలు చేసినా పెడచెవిన పెడతారనే ఊహాగానాలు వస్తున్నాయి. తాను అనుకున్నదే చేసి తీరుతారంటున్నారు. కొత్త కేబినెట్ ప్రమాణ స్వీకారం చేసే సమయం దగ్గర పడుతున్న కొద్దీ అటు సీనియర్లలోనూ, ఇటు ఆశావహుల్లో కూడా గుండె వేగం పెరిగిపోతోందంటున్నారు. మహిళల విషయానికి వస్తే చిత్తూరు జిల్లా నగరి ఎమ్మెల్యే ఆర్కే రోజాకు ఛాన్స్ ఇస్తారో.. లేదంటే పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజనికి చోటు ఇస్తారో అనే ఉత్కంఠకు ఏప్రిల్ 11న తెరపడుతుంది.

## కొడాలికి ఇంట తప్పని తిప్పలు



విజయవాడ, ఏప్రిల్ 7 ఆంధ్రప్రదేశ్ లో బూతుల మంత్రి ఎవరంటే.. ఎవరైనా ఠక్కున చెప్పేది పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని అని. అంతలా ఉంటాయి మరి ఆయన మీడియాలో కూడా మాట్లాడే బూతులు. కొద్ది రోజుల క్రితం కొడాలి నాని.. 'మంత్రి పదవి నుంచి తప్పిస్తే నా విశ్వరూపం చూపిస్తా' అంటూ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారాయి. అంటే కేబినెట్ రీ షఫిల్ లో తనకు ఉద్వాసన తప్పదని కొడాలి నాని ఫిక్సయ్యారా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆ వ్యాఖ్యల ద్వారా సీఎం వైఎస్ జగన్ రెడ్డికి కొడాలి నాని హెచ్చరిక చేశారా? అనే సందేహాలు కొందరి నుంచి వ్యక్తం అవుతున్నాయి.అసలే బూతుల్లో ఆయన మాస్టర్.. బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉన్నా తన సహజ ధోరణిని విడిచిపెట్టలేదు. ఎప్పుడు ఏ సమయం, సందర్భం వచ్చినా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు నారా లోకేష్, టీడీపీ నేతలను బూతుపదాలు వాడకుండా మాట్లాడిన పాపాన పోలేదు. అలాంటి బూతుల మంత్రి ఇప్పుడు తనకు మంత్రి పదవి లేకపోతే విశ్వరూపం చూపిస్తాననడం వెనుక ఆయనలో పెరిగిపోతున్న అసహనమే కారణమా? అంటున్నారు. ఇంతకాలంగా మంత్రి పదవిని అనుభవిస్తున్న కొడాలి నానికి ఇప్పుడు ఉద్వాసన తప్పకపోవచ్చట. అందుకే ఇంతకాలమూ టీడీపీ నేతలను తన ధోరణిలో నోటికొచ్చినట్లు మాట్లాడిన కొడాలిలో మరింతగా అసహనం పెరిగిపోతోందంటున్నారు.నిజానికి గుడివాడ నియోజకవర్గంలో కొడాలి నాని గతంలో కొంత పట్టు సాధించారు. సొంత వర్గాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నారు. అయితే.. అడపా బాబ్జీ కొడాలి నానికి ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకపోవడంతో ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. దాంతో ఇంతకాలం కొడాలి నానికి మద్దతుగా ఉన్న బాబ్జీ సామాజికవర్గానికి చెందిన ఓటర్లు ఇప్పుడు వ్యతిరేకం అయ్యారంటున్నారు. దాంతో పాటు ఇంతకాలం జూనియర్ ఎన్టీఆర్ అండ, ఆయన ఫ్యాన్స్ మద్దతు కొడాలికి ఉండేవి. ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ కొడాలి నానిని పక్కన పెట్టారనే వార్తలు వస్తున్నాయి. దీంతో జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ సపోర్ట్ కూడా కొడాలి నానికి సహజంగానే ఉండదంటున్నారు.దానికి తోడు వచ్చే ఎన్నికల్లో కొడాలి నానికి వైసీపీ టిక్కెట్ వచ్చినా.. టీడీపీ నుంచి ఈసారి బలీయమైన కాపు సామాజికవర్గం నుంచి కానీ, నియోజకవర్గంలో గణనీయంగా ఉన్న యాదవ వర్గానికి గానీ టిక్కెట్ వస్తే.. కొడాలి నానికి విజయావకాశాలు తగ్గిపోతాయంటున్నారు. దానికి తోడు ఈ సారి గుడివాడ నియోజకవర్గం నుంచి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీ తన అభ్యర్థిని బరిలో దింపితే కాపు సామాజివర్గం ఓట్లు తప్పకుండా నానికి పడే అవకాశాలు ఉండదంటున్నారు. ఇలాంటి అంశాల వల్ల కూడా కొడాలి నానిలో ఫ్రస్టేషన్ మరింత పెరిగిపోయి ఉంటుందంటున్నారు. అందుకే.. తనను మంత్రి పదవి నుంచి తప్పిస్తే విశ్వరూపం చూపిస్తానంటూ బెదిరింపు ధోరణిలో మాట్లాడి ఉండొచ్చంటున్నారు. గుడివాడ నియోజకవర్గంలో తనకు తిరుగు ఉండదని భావించిన కొడాలి నానికి తాజాగా మారుతున్న పరిస్థితులతో అసహనం పెరిగిపోతోందంటున్నారు.గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం ఆవిర్భావం నుంచీ తెలుగుదేశం పార్టీ కంచుకోట. టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు ఈ నియోజకవర్గం నుంచే తొలిసారి ఎన్నికయ్యారు. గుడివాడ నియోజకవర్గంలో టీడీపీకి ఉన్న పట్టు కారణంగానే కొడాలి నాని గతంలో గెలిచారంటారు. గతంలో గుడివాడలో కొడాలి నాని పట్టు సాధించడం వెనుక సొంత బలం, వైఎస్ జగన్ ప్రభావం, జూనియర్ ఎన్టీఆర్ అండ కారణం అంటారు. వీటిని చూసుకునే ఎలాంటి వారిపైనైనా ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడారంటారు. ఇప్పుడు కొడాలి నానికి ఒక్కొక్కరి నుంచీ మద్దతు చేజారిపోతోందంటున్నారు. అందుకే కొడాలిలో అసహనం, ఆవేశం పెరిగిపోతున్నాయి అంటున్నారు. దీనికి తోడు ఇప్పుడు తాజా పరిణామాల్లో మంత్రి పదవి కూడా పోతే ఇక తన మాట చెల్లుబాటు కాదని, నియోజకవర్గంలో పట్టు కోల్పోతాననే ఆందోళన కొడాలి నానిలో కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.మొత్తం మీద బూతుల మంత్రికి గుడివాడ నియోజవర్గంలో భవిష్యత్ గడ్డుకాలం అవుతుందనే అంచనాలు రాజకీయ వర్గాలు, పొలిటికల్ పండితుల నుంచి వస్తున్నాయి.

## చదునైన పాదం ఉన్న వ్యక్తులు ఎంవీఐ పోస్టులకు అనర్హులు

విజయవాడ, ఏప్రిల్ 7,చదునైన పాదం ఉన్న వ్యక్తులు అసిస్టెంట్ మోటార్ వాహన ఇన్‌స్పెక్టర్ గా ఎంపిక అయ్యేందుకు అనర్హులని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు ఇచ్చింది. అలాంటి పాదం కలిగిన వ్యక్తికి నడిచేటప్పుడు, పరిగెత్తే సమయంలో పట్టు ఉండదని తెలిపింది. ఇది అంగవైకల్యం కానప్పటికీ.. ఏఎంవీఐగా విధుల నిర్వహణకు ఆటంకం కలుగుతుందని పేర్కొంది. ఆ పోస్టు ఒకచోట స్థిరంగా ఉండి విధులు నిర్వహించేది కాదని తెల్పింది. ఏఎంవీఐ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలన్న పిటిషనర్ వాదనను తిరస్కరించి వ్యాజ్యాన్ని కొట్టేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్ర, జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తిలతో కూడిన ధర్మాసనం ఇటీవల ఈ మేరకు ఆసక్తికరమైన తీర్పు ఇచ్చింది. రవాణాశాఖలో 23 ఏవీఎంఐ పోస్టుల భర్తీకి 2018లో ప్రకటన జారీ చేశారు. పూర్వ కడప జిల్లాకు చెందిన నాగేశ్వరయ్య పరీక్ష రాశారు. మెరిట్ లిస్ట్‌లో రెండో స్థానం సాధించారు. తర్వాత మెడికల్ పరీక్షకు హాజరయ్యారు. తుదిఫలితాల్లో తన పేరు లేకపోవడంతో విస్మయానికి గురయ్యారు. ఎందుకు ఎంపిక కాలేదని విచారించగా కుడికాలికి 'చదునైన పాదం' ఉండటమే కారణమని అధికారులు తెలిపారు. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ తరపు న్యాయవాది కె.వెంకటేశ్వర్లు వాదనలు వినిపిస్తూ.. సమతల పాదం కలిగిన వారిని అనర్హులుగా పేర్కొనడం వారిపట్ల వివక్ష చూపడమేనన్నారు. ఉద్యోగ ప్రకటనను రద్దు చేయాలని కోరారు. ఈ కేసులో రహదారులు-భవనాలశాఖ, ఏపీపీఎస్సీ(ంఖఖూఅ)తరపు న్యాయవాదులు కూడా తమ వాదనలు వినిపించారు.వీటన్నింటినీ విన్న ధర్మాసనం.. చదునైన పాదం అనేది చట్ట నిర్వచనం ప్రకారం అంగ వైకల్యం కాదని స్పష్టంచేసింది. ఈ నేపథ్యంలో పిటిషనర్‌కు దివ్యాంగుల రిజర్వేషన్ వర్తించే అంశం ఉత్పన్నం కాదని పేర్కొంది. మరోవైపు రవాణాశాఖలో చేపట్టే పోస్టులకు రిజర్వేషన్ వర్తించకుండా దివ్యాంగుల హక్కుల చట్టంలోని సెక్షన్ 34(1) ద్వారా మినహాయింపు ఇచ్చారని గుర్తుచేసింది. ఏఎంవీఐ ఉద్యోగ ప్రకటన నిబంధనలకు విరుద్ధంగా ఉందన్న పిటిషనర్ వాదనను తోసిపుచ్చుతున్నట్లు తెలిపింది. ఆ పోస్టు ఒకచోట ఉండి నిర్వహించేది కాదని, పలురకాల విధులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపింది. ఏపీ ట్రాన్స్‌పోర్ట్ సబార్డినేట్ సర్వీసు నిబంధన 10(డి)(4), 2009 ఫిబ్రవరిలో ఇచ్చిన జీవో 71 ఫ్లాట్ ఫుట్ కలిగిన వారిని ఏఎంవీఐగా నియామకాన్ని నిలువరిస్తున్నాయని గుర్తుచేసింది. ఈ అంశాల్ని పరిగణనలోకి తీసుకొని పిటిషన్‌ను కొట్టేస్తున్నట్లు ప్రకటించింది.

## వృథాగా మారిపోయిన బంగ్లా

కర్నూలు, ఏప్రిల్ 7, (న్యూస్ పల్స్)కాకే కదా అని తీసిపారేయకండి. కాకి తలుచుకుంటే ఎంత నష్టం చేయగలదో ఊహించుకుంటేనే భయమేస్తుంది. 20 ఎకరాల విస్తీర్ణంలో బ్రిటిష్ కాలంలో నిర్మించబడిన సబ్ కలెక్టర్ బంగ్లా 20 ఏళ్లుగా మూతబడింది అంటే దానికి కారణం కాకి. అవును.. కాకి ఇప్పుడు కొత్తగా ఏర్పడిన నంద్యాల జిల్లాలో హాట్ టాపిక్ అయింది. ఇంతకీ ఆ కాకి చేసిన నష్టం ఏందో తెలుసుకోవాలంటే ఈ స్టోరీలోకి వెళ్లాల్సిందే. ఈ నెల 4న కొత్తగా నంద్యాల జిల్లా ఆవిర్భవించిన సంగతి తెలిసిందే. కొత్త జిల్లా కేంద్రంలో అన్ని ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేయడానికి బిల్డింగుల కొరత విపరీతంగా ఉంది. లక్షలకు లక్షలు అద్దెలు చెల్లించాల్సి వస్తుంది. కాగా ఇక్కడే బ్రిటిష్ హయాంలో నిర్మించబడిన చారిత్రాత్మక సబ్ కలెక్టర్ బంగ్లా వృథాగా ఉంది. మంత్రి సహా అఖిల భారత సర్వీసు అధికారులు ఆ బంగ్లాను చూసి స్వయంగా పరిశీలించి ఎందుకులే అని వదిలేసారు. అఖిల భారత సర్వీసు అధికారులు కూడా మూఢనమ్మకాల పట్ల ఎలాంటి వైఖరితో ఉన్నారు అనేదానికి ఇది నిదర్శనం. 1897లో నంద్యాలలో సువిశాల విస్తీర్ణంలో సబ్ కలెక్టర్ బంగ్లా నిర్మాణమైంది. జనావాసాలకు దూరంగా ప్రశాంత వాతావరణంలో బంగ్లాను నిర్మించారు. సరిగ్గా ఇరవై ఏళ్ల క్రితం బంగ్లాలోకి కాకి దూరింది. అప్పటి నుంచి అరిష్టంగా భావిస్తూ వస్తున్న అధికారులు బంగ్లాలోకి వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదు. దీంతో బంగ్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను భద్రపరిచారు. రెండుసార్లు దొంగతనం జరిగింది. కేసులు కూడా నమోదయ్యాయి. దీంతో కిటికీలకు, వాకిళ్ళకు కాంక్రీట్ వేశారు. గాలి కూడా లోపలికి పోని విధంగా అరుంధతి సినిమాలో లాగా సీజ్ చేశారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు ఇప్పుడు బిల్డింగ్‌ల అవసరం కావడంతో సబ్ కలెక్టర్ బంగ్లాను కూడా మంత్రి, కలెక్టర్ , ఇతర ఉన్నతాధికారులు పరిశీలించారు. కేవలం పది లక్షల ఖర్చు పెడితే అది? రాజుగారి బంగ్లాగా తయారవుతుంది. కానీ ఎవరూ పట్టించుకోవడం లేదు? లక్షలకు లక్షలు అద్దెలు చెల్లించి ప్రైవేట్ భవంతుల్లో కార్యాలయాలు నడుపుతున్నారు. సబ్ కలెక్టర్ బంగ్లా ఆవరణ అంతా కంప, చెట్లు మొలిచాయి. అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రమైంది. రాత్రి అయితే వ్యభిచారం కూడా జరుగుతుంది అనేది స్థానికుల వెర్షన్. మరి ఈ కథనం తర్వాత అయినా అధికారులు స్పందిస్తారో, లేదో చూడాలి.

## ఎమ్మెల్యేపై కౌన్సిలర్ కంప్లయింట్

అనంతపురం, ఏప్రిల్ 7, వైసీపీ నేతలంటేనే మనీ మైండెడ్. ఎక్కడ కాసులు ఉంటాయా లాగేసుకుందామా అన్నట్టే ఉంటుంది వారి యవ్వారం. అందుకే అంటుంటారు యదా రాజా తదా నేత అని. ఇప్పటికే కాంట్రాక్టులు, ఇసుక, మట్టి, ఖనిజాలు ఇలా అన్నిటినీ దోచేసుకుంటున్న అధికార పార్టీ నాయకులు.. తాజాగా సొంత పార్టీ నేతలనూ లూటీ చేసిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో తీవ్ర కలకలం రేపుతోంది. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా సొంతపార్టీ కౌన్సిలరే ఆమె ఇంటి ముందు బైఠాయించడం సంచలనంగా మారింది ఎన్నికల్లో కళ్యాణదుర్గంలో వైసీపీ తరపున ఎమ్మెల్యేగా గెలిచారు ఉషశ్రీ చరణ్. ఆ సమయంలో ఎన్నికల ఖర్చు కోసమంటూ.. ప్రస్తుతం 9వ వార్డు వైసీపీ కౌన్సిలర్‌గా ఉన్న ప్రభావతి నుంచి ఒక కోటి 56 లక్షలు అప్పుగా తీసుకున్నారు. ఆ అప్పులో రూ.కోటి తిరిగి ఇచ్చేశారు. ఆ తర్వాత మళ్లీ ఇంకో కోటి రూపాయలు అడిగి తీసుకున్నారు. అంటే మొత్తం అప్పు అలానే ఉంది. ఆ తర్వాత కొన్నాళ్లకు.. ప్రభావతి అడగ్గా అడగ్గా.. రూ.90 లక్షలు తిరిగి ఇచ్చారు. ఇంకా తమకు రూ.66 లక్షలు తిరిగి ఇవ్వాలని అడితే కొందరు అనుచరులను ఉసిగొల్పి భయపెడుతున్నారని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఉషశ్రీ చరణ్‌పై 9వ వార్డు వైసీపీ కౌన్సిలర్ ప్రభావతి దంపతులు ఆందోళనకు దిగారు. సొంతపార్టీ ఎమ్మెల్యేనే తమకు ద్రోహం చేస్తే.. ఇక దిక్కెవరని ఆవేదన చెందుతున్నారు.తమకు జరిగిన అన్యాయంపై కౌన్సిలర్ ప్రభావతి.. ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి నిరసన వ్యక్తం చేసేందుకు ప్రయత్నించగా.. ఎమ్మెల్యే మనుషులు, పోలీసులు ప్రభావతికి సర్దిచెప్పి అక్కడి నుంచి పంపించేశారు.

## క్యాబినెట్ లో సోషల్ ఇంజనీరింగ్

విజయవాడ, ఏప్రిల్ 7 ఈసారి మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ షాకులు, ట్విస్టులతో ఉండనుందని తెలుస్తోంది. బొత్సా, పెద్దిరెడ్డి, బాలినేని, బుగ్గన, పేర్ని, కొడాలి.. ఇలా చాలామంది సీనియర్స్‌కి షాకులు తప్పేలా లేవు. ఆనం, ధర్మాన, కాటసాని, రోజా, రజిని లాంటి వారికి కేబినెట్ బెర్త్ కన్ఫామ్ అని అంటున్నారు. 2024 ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని.. కులాలు, వర్గాల వారీగా మంత్రిమండలిని వండి వారుస్తున్నారట జగన్. కొందరు మంత్రులు ఇప్పటికే బ్లాక్‌మెయిల్ రాజకీయాలు స్టార్ట్ చేసినా.. జగన్ ముందు వారి పప్పులేమీ ఉడకట్లేదని అంటున్నారు. 11వ తేదీ సంచలనాలతో కూడిన కొత్త కేబినెట్ ప్రకటించబోతున్నారు సీఎం జగన్. ఇక అంతా అనుకుంటున్నట్టే.. నగరి ఎమ్మెల్యే ఆర్కే రోజా, చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజనీల్లో ఒకరికి మంత్రిపదవి కన్ఫామ్ అని తెలుస్తోంది. కుదిరితే ఇద్దరికీ ఇస్తారని కూడా అంటున్నారు. రోజా మంత్రి పదవికి పెద్దిరెడ్డినే పెద్ద ప్రాబ్లమ్‌గా మారారని చెబుతున్నారు. ఇక, తమ్మినేని నుంచి సామినేని వరకూ.. జిల్లాల వారీగా పలువురి పేర్లు ఫైనల్ లిస్టుకు రెడీ అవుతున్నాయి. జిల్లాల వారీగా కేబినెట్ రేసులో ముందున్నది వీరే..శ్రీకాకుళం: ధర్మాన ప్రసాదరావు (పోలినాటి వెలమ), తమ్మినేని సీతారాం (కాళింగ), ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ (కాళింగ) పార్వతీపురం మన్యం: విశ్వసరాయ కళావతి (ఎస్టీ), పీడిక రాజన్నదొర (ఎస్టీ) అనకాపల్లి: గుడివాడ అమరనాథ్ (కాపు), బూది ముత్యాలనాయుడు (వెలమ), గొల్ల బాబూరావు (ఎస్సీ) కరణం ధర్మశ్రీ (కాపు)అల్లూరి సీతారామరాజు: ధనలక్ష్మి (ఎస్టీ), భాగ్యలక్ష్మి (ఎస్టీ), చెట్టి ఫాల్గుణ (ఎస్టీ) విజయనగరం: కంబాల జోగులు (ఎస్సీ), బొత్స అప్పల నరసయ్య (తూర్పు కాపు)కాకినాడ: దాడిశెట్టి రాజా (కాపు), పెండెం దొరబాబు (కాపు)రాజమహేంద్రవరం: టి.వెంకటరావు (ఎస్సీ)కోనసీమ: విశ్వరూప్ (ఎస్సీ), చెల్లుబోయిన వేణు (శెట్టి బలిజ), పొన్నాడ సతీశ్ (మత్స్యకార)ఏలూరు: బాలరాజు (ఎస్టీ), ఎలీజా (ఎస్సీ) అబ్బయ్యచౌదరి (కమ్మ), మేకా ప్రతాప వెంకట అప్పారావు (వెలమ) పశ్చిమగోదావరి: ముదునూరు ప్రసాదరాజు (క్షత్రియ), గ్రంధి శ్రీనివాస్ (కాపు), కారుమూరి నాగేశ్వరరావు (యాదవ)కృష్ణా: కొలుసు పార్థసారథి (యాదవ), జోగి రమేశ్ (గౌడ)ఎన్‌టీఆర్: సామినేని ఉదయభాను (కాపు), రక్షణనిధి (ఎస్సీ), వసంత కృష్ణప్రసాద్ (కమ్మ)గుంటూరు: ఆళ్ల రామకృష్ణారెడ్డి ( రెడ్డి) బాపట్ల: మేరుగ నాగార్జున (ఎస్సీ), కోన రఘుపతి (బ్రాహ్మణ)పల్నాడు: విడదల రజని (రజక), బ్రహ్మనాయుడు (కమ్మ)ప్రకాశం: ఆదిమూలపు సురేశ్ (ఎస్సీ), అన్నే రాంబాబు (వైశ్య), మద్దిశెట్టి వేణుగోపాల్ (కాపు), టీజేఆర్ సుధాకరబాబు (ఎస్సీ)

తిరుపతి: చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, రోజా (రెడ్డి)

శ్రీ సత్యసాయి: అనంత వెంకట్రామిరెడ్డి (రెడ్డి), తిప్పేస్వామి (ఎస్సీ)

కర్నూలు: హాఫీజ్‌ఖాన్ (ముస్లిం)

అన్నమయ్య గడికోట శ్రీకాంతరెడ్డి (రెడ్డి), నవాజ్‌పాషా (ముస్లిం)

నెల్లూరు: కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి (రెడ్డి)

నంద్యాల: కాటసాని రాంభూపాల్‌రెడ్డి (రెడ్డి)

## టీడీపీలో కోవర్టుల టెన్షన్



గుంటూరు, ఏప్రిల్ 7, తెలుగుదేశం పార్టీలో కోవర్టులున్నారు. వారిని ఏరివేస్తాం. పీకి పారేస్తాం. ఈ మాటలు అన్నది ఎవరో కాదు. సాక్షాత్తూ పార్టీ అధినేత చంద్రబాబు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఆయన వరసగా సమీక్షలు చేస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. తాడిపత్రి మున్సిపాలిటీ తప్ప ఏ ఒక్కదానిలో కనీస ప్రభావాన్ని తెలుగుదేశం పార్టీ చూపకపోవడంతో చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు. ఇంకేముంది.. చంద్రబాబు కోవర్టులను గుర్తించి వారి జెండా పీకేస్తారనుకున్నారు. కానీ షరా మామూలే. ఆ సమీక్షలకే చంద్రబాబు వ్యాఖ్యలు పరిమితమయ్యాయి. . చంద్రబాబు కు రాజకీయంగా భయమెక్కువ. ఆయన ఏ రాజకీయ నిర్ణయమైనా వెంటనే తీసుకోలేరు. ఆ సంగతి చంద్రబాబును దగ్గరి నుంచి చూసిన వాళ్లకు తెలుసు. ప్రతి అంశాన్ని నానుస్తూ కాలమే సమాధానం చెబుతుందన్న రీతిలో చంద్రబాబు నిర్ణయాలు ఉంటాయి. అందునా ఎన్నికల సమయం దగ్గరపడే కొద్దీ అసలు సాధ్యం కాదు. ప్రతి నాయకుడు అవసరం ఉంటుందని చంద్రబాబు గట్టిగా విశ్వసిస్తారు. ఏరిపారేస్తానన్నారే? అందుకు కోవర్టుల ఏరివేత కార్యక్రమాన్ని చంద్రబాబు పక్కన పెట్టినట్లే కన్పిస్తుంది. మున్సిపల్ ఎన్నికల సమీక్ష సందర్భంగా నెల్లూరు ఇద్దరిపైనా, కుప్పంలో కొందరిపైనా చర్యలు తీసుకున్నారు తప్పించి ఎవరిపైనా ఎలాంటి చర్యలు చంద్రబాబు తీసుకోలేకపోయారు. తెలుగుదేశం పార్టీలో ఉన్న కుక్క మూతి పిందెలను ఏరివేస్తానన్న చంద్రబాబు వారికే భయపడుతున్నట్లు అనిపించక మానదు. పార్టీలో ఇప్పటి వరకూ యాక్టివ్ గా లేని నేతలను కూడా చంద్రబాబు చర్యలకు దిగకపోవడం చర్చనీయాంశమైంది. ప్రతి నియోజకవర్గం నుంచి కోవర్టుల లిస్టును తెప్పించుకుంటానని చెప్పిన చంద్రబాబు ఆ ఊసే మరిచిపోయారంటున్నారు. గత రెండేళ్లుగా పార్టీకి ఏమాత్రం ఉపయోగపడని నేతలను కూడా చంద్రబాబు పక్కన పెట్టే పరిస్థితి లేదని తెలుస్తోంది. ఇప్పటికీ అధికార పార్టీకి కొందరు వత్తాసు పలుకుతున్నా, వారిపై ఫిర్యాదులు అందుతున్నా చంద్రబాబు మాత్రం పట్టించుకోవడం లేదు. మరి కోవర్టుల ఏరివేత ఎందాక వచ్చిందనేది ఆయనే చెప్పాల్సి ఉంటుంది.

## ఎవ్వరికి పనికి రాకుండా పోతున్న ఎర్ర జెండాలు

నెల్లూరు, ఏప్రిల్ 7, మ్యునిస్టులు రెండు తెలుగు రాష్ట్రాల్లో కనుమరుగవుతున్నాయి. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆ రెండు పార్టీల పరిస్థి?తి మరింత క్షీణించింది. అందుకే ఎన్నికల వరకూ ఆ పార్టీల మద్దతు పొందినా ఎన్నికల సమయంలో మాత్రం కమ్యినిస్టులను పెద్దగా పట్టించుకోవడం లేదు. వారికిచ్చిన సీట్లు వృథాయేనన్న నమ్మకం అన్ని పార్టీలలో ఉంది. మారిన రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా వారు మార్పు కోరుకోకపోవడం కూడా పార్టీ పరిస్థి?తి దిగజారడానికి కారణమని చెబుతున్నారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత 2014, 2019 ఎన్నికల్లో వామపక్ష పార్టీలు ఒక్క స్థానాన్ని కూడా సాధించుకోలేకపోయాయి. పార్టీలతో పొత్తు పెట్టుకున్నా ఫలితం లేదు. 2019 ఎన్నికల్లో జనసేన పార్టీతో పొత్తుతో బరిలోకి పోట ? చేసినా వారికి పట్టున్న గిరిజన ప్రాంతాల్లోనే ప్రజలు కమ్యునిస్టు అభ్యర్థులను తిరస్కరించారు. దీంతో గత పదేళ్లుగా ఆంధ్రప్రదేశ్ శాసనసభలో సీపీఐ, సీపీఎంలకు ప్రాతినిధ్యం లేకుండానే పోయింది. టీడీపీతో కలసి. మళ్లీ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకోవడానికి తొలి నుంచి సీపీఐ సిద్ధమయింది. సీపీఎం కొంత అటు ఇటుగా ఉన్నా సీపీఐ మాత్రం చంద్రబాబు జేబు సంస్థగా మారిందన్న విమర్శలు ఎప్పటి నుంచో ఉన్నాయి. గత మూడేళ్ల నుంచి సీపీఐ చంద్రబాబును నమ్ముకునే రాజకీయం చేస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుతో పొత్తు పెట్టుకుని ముందుకు వెళితే కనీసం కొన్ని స్థానాలైనా దక్కుతాయన్నది సీపీఐ అగ్రనేతల అంచనాగా ఉంది. కానీ కష్టమేనా? చంద్రబాబు బీజేపీతో పొత్తు పెట్టుకునే ఆలోచన తీవ్రంగా చేస్తున్నారు. కమ్యునిస్టుల మాదిరి ఏపీలో బీజేపీకి బలం లేకపోయినా కేంద్రంలో అధికారంలో ఉండటంతో దాని వైపు చంద్రబాబు మొగ్గు చూపుతున్నారు. అదే జరిగితే మరోసారి సీపీఐకి అవమానం జరిగినట్లే. సీపీఐ మూడేళ్లుగా చంద్రబాబును అంటిపెట్టుకుని ఉండి ప్రయోజనం లేదని క్యాడర్ భావించే అవకాశముంది. గతంలోనే కొన్ని జిల్లాల క్యాడర్ బాబుతో అనుబంధంపై అసంతృప్తిని వ్యక్తం చేశాయి. దీనికి నారాయణ, రామకృష్ణలు బాధ్యత వహించాలని తీర్మానం కూడా చేశాయి. మరి ఈసారి ఎన్నికలు కూడా నారాయణ పార్టీకి చిడతలు తప్ప మరేవీ మిగలవు అన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

## వ్యాపారస్థుడిని బెదిరించిన వైకాపా కార్యకర్త

ఏలూరు ఏలూరు జిల్లా నూజివీడు మండలం అన్నవరం రైస్ మిల్ యజమాని ని స్థానిక వైయస్సార్ సిపి కార్యకర్త సర్దార్ హుస్సేన్ బెదిరించినట్లు పోలీసు కేసు నమోదయింది. ఫోన్ చేసి రైస్ మిల్లు యజమాని డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు పిర్యాదులో బాధితుడు పేర్కొన్నాడు. విజిలెన్స్ డిఎస్పి, ఏసీబీ డీఎస్పీ, మంత్రి కొడుకు నాకు స్నేహితులు వారందరికీ కూడా నేను మామూళు ళ ఇవ్వాలి అంటూ బెదిరిస్తున్నట్లు సమాచారం. ఫోన్ చేసి యాభై వేలు రూపాయలు ఇవ్వాలని లేదంటే ఏం చేయాలో నాకు తెలుసు అని బెదిరిస్తున్నాడని బాధితుడు చక్రధర్ రావు అంటున్నాడు. కనీసం 20వేల రూపాయలు అన్నా ఇవ్వకపోతే నిన్ను వ్యాపారం చేయనివ్వనని నువ్వు చేసే వ్యాపారాలు నాకు తెలుసు అంటూ బెదిరిస్తున్నాడు. బంకులో ఆయిల్ కొడుతూ జీవనం సాగించే సర్దార్ హుస్సేన్ బ్లాక్మెయిల్ దిగడంతో వాయిస్ రికార్డ్ చేసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసాడు.

# మెరుగైన లీజు పరిహారం చెల్లించాలి


### -గోపాల్ పూర్ ఇసుక క్వారీ పనులు అడ్డుకొని నిరసన తెలిపిన రైతులు

మంథని, పెద్దపల్లి జిల్లా మంథని మండలం గోపాల్ పూర్ మానేరు ప్రాంత రైతులు నిలదీసిన రైతులకు ఒక రేటు,అడిగి నిలదీయని అమాయక రైతులకు ఒక రేటు ఇచ్చి మానేరు ఇసుక క్వారీ నిర్వాహకులు మోసం చేస్తున్నారని ఆరోపిస్తూ పలువురు అన్నదాతలు గురువారం గోపాల్ పూర్ మానేరు ఇసుక క్వారీ వద్ద జరుగుతున్న పనుల వద్ద శాంతియుతంగా నిరసన తెలిపారు. వివరాల్లోకి వెళితే...మంథని నియోజకవర్గ పరిధిలోని మానేరు,గోదావరి నదుల్లో డిసల్టేషన్ పేరిట 2014 నుండి ఈ ప్రాంతంలో ఇసుక రవాణా జరుగుతుంది. అందుకు గాను నదుల్లో నుండి ఇసుకను తరలించడానికి అవసరమైన స్టాక్ పాయింట్లు,రోడ్ల మార్గం కొరకు,మట్టి రవాణా కొరకు,దుమ్ము పడి పంట నష్టపోయే రైతులకు భూముల లీజు పేరిట టి.ఎస్. ఎం.డి.సి. నిబంధనల మేరకు ఎకరాల,గుంటల చొప్పున నష్ట పరిహారం పేరిట అగ్రిమెంట్ చేసుకొని ఇసుక రవాణా కొనసాగుతుంది.కాగా మంథని మండలం లోని మానేరు నదిలో నుండి ఇసుకను తరలించడానికి గాను గతంలో వెంకటాపూర్ ఇసుక క్వారీ ప్రాంతంలో ఏడాదికి గుంటకు 25వందల చొప్పున ఎకరానికి ఒక లక్ష రూపాయలు రెండు పంటలకు గాను చెల్లించడానికి పలువురు రైతులతో కాంట్రాక్టర్లు బాండ్ పేపర్లు రాయించుకొని అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. అదేవిధంగా మొన్నటి అడవి సోమన్ పల్లి మానేరు ఇసుక క్వారీ వద్ద కూడా అదే రీతిగా ఎకరానికి లక్ష రూపాయల చొప్పున ఇవ్వడానికి అగ్రిమెంట్లు చేసుకొన్నారు. అయితే ఇటీవల మంథని డివిజన్ లోని ముత్తారం,మంథని మండలాల్లోని మానేరు నదిపై 5 ఇసుక క్వారీ ల ఏర్పాటు కు టెండర్లు నిర్వహించారు. కాగా టెండర్లు పొందిన కొంతమంది కాంట్రాక్టర్లు సిండికేట్ గా మారి రైతులకు అన్యాయం చేయడానికి గాను రేట్లు తగ్గించి భూములు ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నట్టు సమాచారం. అందుకు గాను ఎకరానికి ఆరు నెలలకు గాను 30 వేల చొప్పున ఏడాదికి 60 వేలు మాత్రమే చెల్లించడానికి ఒప్పందం చేసుకొని అగ్రిమెంట్లు రాసుకొని సంతకాలు పెట్టిస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. కాగా ఇప్పటికే రెండు ఏండ్ల కింద తక్కువ రేట్లకు భూములు లీజుకు తీసుకున్నారని, ప్రస్తుతం వాటిపై ఇంకా అదనపు రేట్లు పెంచి లీజు తీసుకొని ఉంటారని భావించిన అన్నదాతలకు ఇసుక క్వారీ రవాణా నిర్వాహకులు తక్కువ రేట్లకు లీజు ఇస్తున్న తీరు ఆశనిపాతంగా మారింది. ఈ మేరకు ఈరోజు గోపాల్ పూర్ మానేరు తీర ప్రాంత రైతులు ఇసుక క్వారీ పనుల వద్ద తమ డిమాండ్ ను వినిపిస్తూ మెరుగైన లీజు పరిహారం ఇవ్వాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లు చంద్రు రాజమల్లు, మేకల కిష్టయ్య, ప్రజా ప్రతినిధులు,గ్రామ రైతులు పాల్గొన్నారు. ఇప్పటికైనా మంథని ప్రాంత మానేరు తీర రైతాంగానికి జరుగుతున్న అన్యాయంపై ఈ ప్రాంత నాయకులు దృష్టి సారించి ఇక్కడి రైతులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

# కశ్మీర్ లో కొనసాగుతున్నటీటీడీ ఆలయం

తిరుమల ఏప్రిల్ 7, తిరుమల తిరుపతి దేవస్థానం ఢిల్లీ సలహామండలి ఛైర్మన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో టీటీడీ ఢిల్లీ దేవాలయ కమిటీ నియామకం జరిగింది. స్థానిక సలహా కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి సేవలను దేశరాజధాని ఢిల్లీ తో పాటు , ఉత్తర భారత దేశంలో విస్తృతం చేయడానికి కమిటీ సహాయపడుతుందని ప్రశాంతి చెప్పారు. ఢిల్లీ ఆలయంలో వాస్తు నిపుణులు సూచించినట్లు మార్పులు చేయాలని నిర్ణయించామని అన్నారు. మే నెలలో స్వామివారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలని తాము భావిస్తున్నామని.. ఈ మేరకు ధర్మప్రచార వాహనం ఏర్పాటు చేసి స్వామివారి ప్రచారం నిర్వహించనున్నామని తెలిపారు. ఈ స్థానికస్థానిక సలహా మండలి చైర్మన్, సభ్యులు ఢిల్లీ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో టిటిడి ఆలయ కార్యక్రమాలు, ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించనున్నారు.ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. జమ్మూ- కాశ్మీర్ లో శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఈ సంవత్సరం అక్టోబర్- నవంబర్ కల్లా ప్రారంభించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు.ఉత్తర భారతదేశంలో వివిధ రాష్ట్రాల్లో మరిన్ని స్వామివారి ఆలయాలు నిర్మించేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. ఢిల్లీ టిటిడి ఆలయంలో టిటిడి ఛైర్మన్ వై వి సుబ్బారెడ్డి, స్థానిక సలహా సంఘం అధ్యక్షురాలు, ఉత్తర భారత టిటిడి ఇంచార్జి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఏ.ఇ.ఓ ఎవి ధర్మారెడ్డి సమక్షంలో స్థానిక సలహా మండలి సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ఢిల్లీ టిటిడి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో టిటిడి ఛైర్మన్ వై వి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# గుంటూరులో టీడీపీ వర్సెస్ వైసీపీ



గుంటూరు ఏప్రిల్ 7, (న్యూస్ పల్స్) రెండేళ్లకు ముందుగానే ఎన్నికల హీట్ మొదలైంది. అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ నేతల మధ్య మాటల యుద్ధం ఓ రేంజ్ లో కొనసాగుతూనే ఉంది. మరోవైపు గ్రామాల్లో అధికార, ప్రతిపక్షాల కార్యకర్తల మధ్య మాటల దాడి నుంచి ఒకరి పై ఒకరు దాడి చేసుకునే వరకూ చేరుకున్నాయి రాజకీయ కక్షలు. తాజాగా గుంటూరు జిల్లాలో వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య వివాదం నెలకొంది. ఒకరిపై ఒకరు రాళ్లవర్షం కురిపించుకున్నారు. వివరాల్లోకి వెళ్తే?జిల్లాలోని శావల్యాపురం మండలం కారుమంచి లో అధికార పార్టీ వైసీపీ కార్యకర్తలు, టీడీపీ కార్యకర్తల మధ్య తిరునాళ్ల సందర్భంగా వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ వివాదం తీవ్ర రూపం దాల్చి.. ఈరోజు ఘర్షణకు దారి తీసింది. ఇరువర్గాల వారు ఒకరినొకరు కర్రలు, రాళ్లతో పరస్పరం దాడి చేసుకున్నారు. ఈ దాడుల్లో ఇరువర్గాల కార్యకర్తలు గాయపడ్డారు. సుమారు 17మంది గాయపడినట్లు తెలుస్తోంది. దీంతో కారుమంచి గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రాంతానికి చేరుకున్నారు. క్షతగాత్రులను ఆస్పత్రికి చికిత్స నిమిత్త తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. అంతేకాదు గ్రామంలోని ఇరువర్గాల మధ్య సయోధ్యకు కుదిర్చి.. వివాదానికి చెక్ పెట్టె దిశగా పోలీసులు ప్రయత్నం చేస్తోన్నట్లు తెలుస్తోంది.

# పెద్దొళ్ల పిల్లలను వదిలేశారు..

హైదరాబాద్, ఏప్రిల్ 7, (న్యూస్ పల్స్)హైదరాబాద్‌లో రేవ్ పార్టీ వ్యవహారం సంచలనం సృష్టించింది.. రాడిసన్ బ్లూ హోటల్‌లోని పుడింగ్ మింక్ పబ్‌లో జరిగిన రేవ్ పార్టీ వ్యవహారంలో హైదరాబాద్ పోలీసులపై సెటైర్లు వేశారు హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ? డ్రగ్స్ వ్యవహారంపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఎంఐఎం ఎంపీ? డ్రగ్స్ కేసులో పోలీసులు పక్షపాత వైఖరి ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు? కేవలం పబ్ ఓనర్లనే అరెస్ట్ చేశారని విమర్శించిన ఒవైసీ.. బడాబాబుల పిల్లలందరినీ వదిలేశారని పేర్కొన్నారు.. ఇక, సంపన్న వర్గాలు, పేదలకు ఒకే రకమైన న్యాయం జరగదా? అంటూ ప్రశ్నిస్తూ ట్వీట్ చేశారు.. తన ట్వీట్‌ను తెలంగాణ మంత్రి కేటీఆర్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు ట్యాగ్ చేశారు ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ..మరోవైపు డ్రగ్స్ కేసులో కీలక విషయాలు వెలుగు చూస్తున్నాయి.. రిమాండ్ రిపోర్ట్‌లో పూర్తి విషయాలను పేర్కొన్నారు బంజారాహిల్స్ పోలీసులు. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత 1.40 గంటలకు పబ్‌కు సంబంధించిన సమాచారం వచ్చిందని.. రాడిసన్ బ్లు హోటల్‌లోని పుడ్డింగ్ అండ్ మింక్ పబ్‌లో తెల్లవరజామున 4 గంటలకు కొకైన్ సరఫరా చేస్తున్నరేని సమాచారం అందిందని.. ఈజీ మనీ కోసమే నిర్వాహకులు డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నట్టు పేర్కొన్నారు.. విశ్వసనీయ సమాచారం ఆధారంగా ఉన్నత అధికారులకు సమాచారం చేర వేశామని.. 1985 ఔఆఖూ యాక్ట్ బీ/బ 42(2) కింద కేసు నమోదు చేశామని వెల్లడించారు.. క్లూస్ టీమ్‌కు సమాచారం అందించి.. పబ్‌పై 2 గంటల ప్రాంతంలో దాడి చేసినట్టు తెలిపారు.. దాడి చేసే ముందు తమ వెంట ల్యాప్ టాప్, మినీ ప్రింటర్, వెయింగ్ మెషిన్, ప్యాకింగ్ మెటీరియల్ వెంట తీసుకెళ్లినట్టు పేర్కొన్నారు.. పబ్‌లోకి ఎంటర్ కాగానే మేనేజర్ అనిల్ కుమార్‌ను కలిసి దాడి సమాచారం ఇచ్చామని ఇప్పటికే ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు పోలీసులు.. క్లూస్ టీమ్‌తో కలిసి పబ్‌పై దాడి చేశామని.. పబ్‌లో అనిల్, ప్రవీణ్‌లను మధ్యవర్తులుగా పెట్టుకుని వారి సమక్షంలో దాడులు చేశామన్నారు.. మేనేజర్ అనిల్ కుమార్ వద్ద ప్లాస్టిక్ ట్రేలో కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నట్టు పేర్కొన్నారు.. మొత్తం 5 ప్యాకెట్లలో 4.64 గ్రాములు తెల్ల పౌడర్ స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.. పబ్‌లోనే ఉన్న పాట్నర్ అభిషేక్‌ను అదుపులోకి తీసుకున్నామని.. అతడి మొబైల్ స్వాధీనం చేసుకున్నట్టు రిమాండ్ రిపోర్ట్‌లో వెల్లడించారు.

# మోడీ అంటే మోదుడు..బీజేపీ అంటే బాదుడు..

హైదరాబాద్, ఏప్రిల్ 7, కేంద్రం వడ్లు కొనుగోలు చేసేంతవరకు ఊరుకునేది లేదని తెలంగాణ మంత్రి హరీశ్ రావు మరోసారి వెల్లడించారు. ధాన్యం కొనుగులు చేయడం అనేది కేంద్ర ప్రభుత్వన్న మంత్రి.. ఉద్దేశ్య పూర్వకంగానే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులను ఇబ్బందులు పెడుతుందోని ఆక్షేపించారు. కార్పొరేట్ లకు పక్షపాతిగా వ్యవహరిస్తున్న బీజేపీ(ఃఏఖ) కి పేదలు, కార్మికులు అంటే పట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చాక రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న మోదీ సర్కార్.. రైతుల పెట్టుబడిని రెట్టింపు చేసిందని ఎద్దేవా చేశారు. కేంద్రం మెడలు వంచి రాష్ట్రంలో ధాన్యం(ఖజీటటఎ) కొనుగోలు చేయిస్తామని ఉద్ఘాటించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా రేపు రైతులందరూ ప్రతి ఇంటి మీద నల్ల జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కేంద్రం ఇలాగే వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు.ముఖ్యమంత్రి ఒక్క పిలుపు ఇస్తే వేల మంది రైతులు వచ్చారు. రైతుల పక్షణ పోరాటం చేస్తున్నాం. ఖచ్చితంగా రైతులు విజయం సాధిస్తారు. పంజాబ్ లో వడ్లు కొన్నట్లే తెలంగాణలోనూ వడ్లు కొనాలి. కేంద్రంలో ఉన్న బీజేపీ బడా బడా పరిశ్రమ యజమానులకు వత్తాసు పలుకుతోంది. అచ్చేదిన్ అచ్చేదిన్ అన్న బీజేపీ నేడు సచ్చేదిన్ అనేలా చేస్తోంది. ధరలు పెంచడం తప్ప, తగ్గించడం బీజేపీ ప్రభుత్వానికి తెలియదు. రైతుల కోసం అన్ని చేసింది టీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో చేసింది. ఉచిత కరెంట్ ఇచ్చేందుకు రూ.12వేల కోట్లు ఖర్చు చేశాం. అబద్ధాలు ఆడడం తప్ప నిబద్ధత తెలియని పార్టీ బీజేపీ పార్టీ. మోడీ అంటే మోదుడు..బీజేపీ అంటే బాదుడు.. గత 14 రోజుల నుండి పెట్రోల్ పెరుగుతూనే ఉంది. పేదవాడు బతికే పరిస్థితి లేదు. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఎవరిని పట్టించుకోవడం లేదు.బీజేపీ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటోందని మంత్రి హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. 16 లక్షల 50 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. కానీ వాటిని భర్తీ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంజాబ్ రైతుల లాగా మన రైతులు కూడా విజయం సాధించాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

తిరుపతి సిమెంట్ ఇటుకల ట్రాక్టర్ ను కారు ఢీకొంది. ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఐదు గురిలో ఒకరు మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా వుంది. మరో ముగ్గురికి స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రమాదం బుచ్చినాయుడు కండ్రిగ కాటూరు వద్ద జరిగింది. వినుకొండ నుండి కాణిపాకం వస్తున్న భక్తులు దారి తప్పి తడ మీదుగా వస్తుండగా ప్రమాదం జరిగింది. రవి(37) మృతి చెందగా అబ్దుల్ ఖాన్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. 108 వాహనంలో క్షతగాత్రులను శ్రీకాళహస్తి ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలను బుచ్చినాయుడు కండ్రిగ పోలీసులు విచారిస్తున్నారు.

## గంజాయి గ్యాంగ్ ఆరెస్టు

హైదరాబాద్ వైజాగ్ నుండి ఢిల్లీ కి గంజాయి, హాష్ ఆయిల్ అక్రమ రవాణా చేస్తున్న నలుగురిని అరెస్ట్ చేశాం. వీరి నుంచి 52 కిలోల గంజాయి, లీటర్ హాష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నామని రాచకొండ పోలీసు కమిషనర్ మహేష్ భగవత్ అన్నారు. యూపీ కి చెందిన గ్యాంగ్ ఇది. ఢిల్లీ కి చెందిన ఇమ్రాన్ ఈ గ్యాంగ్ ని వైజాగ్ ఏజెన్సీ ఏరియా కి పంపి గంజాయి తెప్పిస్తున్నాడు. మార్కెట్లో హాష్ ఆయిల్ లీటర్ కి 3 లక్షలు రేట్ ఉంది. కేజీ 10 వేలు ఉండే గంజాయి రేటు... 15 వేలకు పెరిగింది. వైజాగ్ లోని దువ్వాడ రైల్వే స్టేషన్ లో గంజాయితో ట్రైన్ ఎక్కారు. మౌలాలి రైల్వేస్టేషన్ లో దిగారు... అక్కడ వారిని అదుపులోకి తీసుకున్నామని అయన అన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో చెకింగ్ ఎక్కువగా ఉంటుందని మౌలాలి లో దిగారు. ఎలాంటి అనుమానం లేకుండా ట్రావెల్ బ్యాగ్ లో గంజాయి తరలిస్తున్నారు. వైజాగ్ నుంచి గరీబ్ రథ్ ట్రైన్ లో ఏసీ టికెట్స్ బుక్ చేసుకొని ట్రావెల్ చేస్తున్నారు. ఇమ్రాన్ ని పట్టుకోవడానికి టీమ్స్ ని ఢిల్లీ కి పంపిస్తున్నామని వెల్లడించారు.

## బంధువుల మధ్య ఘర్షణ..ఒకరు మృతి

తాడేపల్లిగూడెం ఆస్తి తగాదాలతో బంధాలు మధ్య ఆగాధలు ఏర్పడుతున్నాయి. అలంటి సంఘటన ఆచంట కొడమంచిలి గ్రామంలో చోటుచేసుకుంది, రెండు రోజులు క్రితం జరిగిన గొడవలో రపాక వెంకట నారాయణ మరియు చిన్న తమ్ముడు తో స్థలం విషయంలో ఘర్షణ జరిగింది,మద్యం మత్తులో ఉన్న తమ్ముడు గట్టిగా పొట్ట భాగం మరియు పొత్తు కడుపులో బలంగా కొట్టడం తో రాపాక వెంకటనారాయన(50) సృహ తప్పి పడిపోయాడు వెంటనే స్పందించిన వారి బంధువులు పాలకొల్లు హాస్పటల్లో చేర్చారు.విషయం సీరియస్ అవ్వడంతో ఏలూరు హాస్పిటలకి తరలించుచుండగా మార్గ మధ్యలో చనిపోయాడు. డెడ్ బాడీ ని పోస్టుమార్టం నిమ్మితం మార్గ మధ్యలో దగ్గర ఉన్న తాడేపల్లిగూడెం ఏరియా హాస్పటల్ కి తరలించి పోలిసులు విచారణ చేపట్టారు .

## ఇంధన ధరలు తగ్గించాలి

తణుకు, ఏప్రిల్ 7 పెట్రోలు,డీజిల్ ధరలను నిర్విరామంగా పెంచుతూ ప్రజలపై మోయలేని భారాలు మోపుతూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న నరేంద్రమోడీ ప్రభుత్వానికి పాలించే అర్హత లేదని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కోనాల భీమారావు, సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు అన్నారు.పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరల పెంపు నిరసిస్తూ సీపీఐ తణుకు పట్టణ సమితి ఆధ్వర్యంలో గురువారం తణుకు నరేంద్ర సెంటర్లో ధర్నా నిర్వహించారు.ధర్నా నుద్దేశించి భీమారావు, నాగరాజు మాట్లాడుతూ గత కాంగ్రెసు పాలనలో పెట్రోలు, డీజిల్ ధరలు పెరగడాన్ని చేతగాని పాలనగా ఆనాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ని దద్దమ్మగా అభివర్ణించిన మోడీ ఇప్పుడు తన పాలనలో నిర్విరామంగా పెట్రోలు, డీజిల్ ధరలు పెరగడం మోడీ దద్దమ్మ చేతకాని పాలన కాదా అని ప్రశ్నించారు. బిజెపి అధికారంలోకి వస్తే లీటరు పెట్రోలు 35 రూపాయలకే ఇస్తాం పెట్రోలు, డీజిల్ ధరలు పెంచమని పెద్ద ఎత్తున వాగ్దానం చేసిన నరేంద్రమోడీ లీటరు పెట్రోలు 120 రూపాయలకు ఎగబాగడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఉత్తరప్రదేశ్, పంజాబ్ మరో మూడు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరిగినా గత నాలుగున్నర నెలలుగా పెట్రోలు, డీజిల్ ధరలు పెంచని నరేంద్రమోడీ ఎన్నికలు కాగానే 16 రోజుల్లో 14 సార్లు పెట్రోలు, డీజిల్ ధరలు పెంచడం జరిగిందన్నారు.అధికారమే పరమావధిగా ఎన్నికల సమయంలో ధరలు పెంచకుండా ఎన్నికలు కాగానే ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ధరలు పెంచడం మోడీ అధికార దాహానికి అద్దం పడుతుందన్నారు.పెట్రోలు, డీజిల్, ధరల పెంపుతో సరుకు రవాణా ఛార్జీలు పెరిగి అన్ని నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటి సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజల జీవనం దుర్భరంగా మారుతుందన్నారు.తక్షణమే పెంచిన పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని లేకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని భీమారావు, నాగరాజు హెచ్చరించారు. సీపీఐ నాయకులు కోరాడ సుధీర్ బాబు, గుబ్బల వెంకటేశ్వరరావు, బండి సత్యనారాయణ,పెండ్యాల దత్తాత్రేయ ప్రసాద్, కట్టుంగ శంకర్, అప్పారి శ్రీను, కొంబత్తుల రవికుమార్, పొలుమూరి జ్యోతిబాబు, బొద్దాని కృష్ణ కిషోర్, బొద్దాని మురళీకృష్ణ, జలదాని సత్యనారాయణ, బొద్దాని గంగరాజు, పతి రాజశేఖర్, బొద్దాని రంగా, నూనె రాధాకృష్ణ తదితరులు ధర్నాకు ఆధ్వర్యం వహించారు.

## గంగమ్మ ఆలయ మాజీ ఛైర్మన్ ఆత్మహత్య

కుప్పంచిత్తూరు జిల్లా కుప్పంలో విషాదం నెలకొంది. ప్రసన్న తిరుపతి గంగమాంబ ఆలయ మాజీ ఛైర్మన్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రసన్న తిరుపతి గంగమాంబ ఆలయ పాలకవర్గ మాజీ ఛైర్మన్ పార్థసారథి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆలయ నూతన పాలకవర్గాన్ని ఏర్పాటుచేసింది. గురువారం ఉదయం ఆలయ పాలకవర్గం నూతన కమిటీ ప్రమాణస్వీకారం చేసింది. తనను తొలగించడాన్ని జీర్ణించుకోలేకే పార్ధ సారధి ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానం

## బీజేపీ జనపోరు ప్రారంభం

శ్రీకాకుళం శ్రీకాకుళం జిల్లాలో జలం కోసం గురువారం బీజేపీ ఉత్తరాంధ్ర జనపోరు యాత్ర ప్రారంభించింది. ఇందుకోసం శ్రీకాకుళం చేరుకున్న రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు అరసవెల్లి సూర్యనారాయణ స్వామిని దర్శించుకున్నారు. ఈ యాత్రకు మాజీ కేంద్రమంత్రి పురందేశ్వరి, స్థానిక బీజేపీ నేతలు హాజరు అయ్యారు . సోము వీర్రాజు మాట్లాడుతూ సాగు, తాగు నీరు లేక ఉత్తరాంధ్ర ప్రజలు వలసలు వెళ్తున్నారన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే మూడేళ్ళలో ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని.. ఆ దమ్ము ప్రధాని నరేంద్ర మోదీకి ఉందని అన్నారు.. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదన్నారు. ఉత్తరాంధ్ర, సీమ ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తోందని సోము వీర్రాజు ఆరోపించారు.

## గిరిజన ప్రాంతాలకు అందని వైఎస్ఆర్ జలకళ పథకం

### గిరిజన ప్రాంతాలపై చిన్న చూపు

### వైఎస్ఆర్సిపి ఎస్టీసెల్ మండల ప్రెసిడెంట్ భీమా నాయక్

తుగ్గలి:( విభారె) గిరిజన ప్రాంతాలకు అందని ద్రాక్షలా వైఎస్ఆర్ జలకళ పథకం అమలవుతుందని వైయస్సార్సీపి ఎస్టీసెల్ మండల ప్రెసిడెంట్ ఆర్.భీమానాయక్ తెలియజేశారు. గురువారం రోజున విలేకరులతో ఆయన మాట్లాడుతూ తుగ్గలి మండలంలోని అన్ని గిరిజన గ్రామాల్లో వైఎస్ఆర్ జలకళ పట్ల ఏపిడి పద్మావతి నిర్లక్ష్యం వహిస్తున్నారని భీమానాయక్ తెలియజేశారు.జిల్లాలోనే అత్యధికంగా గిరిజనులు ఉన్న మండలం తుగ్గలి కానీ,మండలంలోని ఏ ఒక్క గిరిజన గ్రామాలలో వైయస్సార్ జలకళ పథకం అమలు కాలేదని ఆయన తెలియజేశారు.మీటే తాండ,సూర్య తాండ పంచాయతీలలో సుమారు సంవత్సరం క్రితం జియాలజిస్ట్ సర్వే చేయడం జరిగింది. కాని ఇంత వరకు ఒక్క రైతుకు కూడా డ్రిల్లింగ్ జరగలేదని,గిరిజన ప్రాంతాలలో జలకళ అమలు కొరకు అధికారులను అడగగా వారు పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని ఆయన తెలియజేశారు.ఇందుకు కారణం అధికారుల నిర్లక్ష్యమో లేక బోర్ వెల్స్ కాంట్రాక్టర్స్ నిర్లక్ష్యమో ఈ విషయంపై ఎమ్మెల్యే దృష్టి సాధించి వారిపై చర్యలు తీసుకోవాలనివైయస్సార్ సిపి ఎస్టీసెల్ మండల ప్రెసిడెంట్ఆర్ బీమా నాయక్ తెలియజేశారు.దీనిపై ఏపిడి పద్మావతిను వివరణ కోరగా బోర్ బండ్ల కొరత మరియు పత్తికొండ నియోజకవర్గానికి రెగ్యులర్ జియాలజిస్ట్ లేని సమస్యల కారణంగా జాప్యం జరుగుతుందని ఆమె తెలియజేశారు.రెగ్యులర్ జియాలజిస్ట్ త్వరలోనే నియమితులవుతారని ఆమె తెలియజేశారు.అనంతరం గిరిజన తండాలపై ప్రత్యేక దృష్టి సాధించి,దశల వారీగా జలకల పథకాన్ని అమలుచేసి త్వరలో వారి సమస్యలకు పరిష్కారం చూపుతామని ఏపీడి పద్మావతి తెలియజేశారు.




# ఉపాధి పనుల నిర్వహణలో మేట్లదే కీలకపాత్ర ఏ పీ ఓ శిరీష

ఆత్మకూరు... ( విభారె) ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయంలో ఆత్మకూరు చేజర్ల కు సంబంధించిన ఉపాధి పనుల మెట్ల కు శిక్షణ నిర్వహించిన ఏపీఓ శిరీష మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిర్వహణలో మేట్లదే కీలకపాత్రని ఏ పీ ఓ శిరీష ఉపాధి పనులు మెట్ల కు సూచించారు. ఆత్మకూరు మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆత్మకూరు మరియు చేజర్ల



మండలం మేట్లకు శిక్షణ కార్యక్రమంలో ఆత్మకూరు క్లస్టర్ ఏ పీ డీ స్వర్ణ భాస్కర్ రావు, ఆత్మకూరు ఏపీఓ శిరీష ఆత్మకూరు క్లస్టర్ టి ఏ రాజేష్, పాల్గొని ఉపాధి హామీ మేట్లకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నందు నూతన మార్పులుపై మేట్లు శిక్షణాకార్యక్రమం నిర్వహించారు. ఉపాధి హామీ లో ఉద్దేశాలు, రాజీలేని అంశాలపై, కొలతల పై అవగాహన, ఎన్ ఐ సి లో వచ్చిన నూతన మార్పులు. మేట్ విధులు, బాధ్యతలుపైచర్చించారు. ఈ సందర్భంగా ఏ పీ డీ స్వర్ణ భాస్కర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయం ప్రకారం మేట్లుగా తప్పని సరిగా మహిళలే ఉండాలని సూచించారు పనులకు ఎంతమంది కూలీలు వస్తున్నారో చూసే బాధ్యత మేట్లదేనన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వేతనానికి తగ్గ పనులు చేయించాలన్నారు.గ్రామంలోని ప్రతి మేటి వారి సభ్యులకు ప్రతిరోజు పని పురమాయించడం, కొలతలు వేయించటం, ప్రతి మనిషి ఎంత పని చేశారు. వాటి కొలతలు, ఒక మనిషికి 257 రూపాయలు కూలి పడాలంటే ఆ మనిషి ఎంత పని చేయాలి అని వారికి తెలియపరచటం. టెక్నీకల్ అసిస్టెంట్ ద్వారా ఆకొలతలు తీసుకుని ఏరోజు ఆరోజు గ్రామం యొక్క ఫీల్డ్ అసిస్టెంట్లుకు తెలిపి ప్రతి సభ్యులకు ఆ రోజు మస్టర్ సెల్ ఫోన్ యాప్ ద్వారా ఆన్లైన్ చేసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక ఏపీఓ శిరీష మాట్లాడుతూ ప్రతి గ్రామ మేట్లు వారి సభ్యులకు పని కల్పించే దిశలో ముందడుగు వేయాలని గ్రామం యొక్క విశిష్టత పెరగాలంటే ఆ గ్రామంలో ఉన్న సభ్యులు గ్రామీణ ఉపాధి హామీ పనులకు వెళ్లే విధంగా చూడాల్సిన బాధ్యత మేట్లుదేనని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి ఇన్చార్జి ఎంపీడీవో శ్రీనివాసులు ఉపాధిహామీ కూలీలు మెట్లు పాల్గొన్నారు.

# అంబికా ప్రింటింగ్ ప్రెస్ ప్రారంభోత్సవం

### విజయ్ కుమార్ కాంప్లెక్స్ ఓనర్



కర్నూల్ నగరంలోని తల్లిలా ఆల్బమ్లను అత్యంత సుందరంగా తీర్చిదిద్దేందుకు పలువురు హైదరాబాద్ నగరానికి తరలి వెళుతున్న తరుణంలో కర్నూల్ లో ఈడిగి ప్రింటింగ్ ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందని వెన్నెల ఫోటో స్టూడియో ఓనర్ పత్రికల్లోనూ మరియు ఛానల్ లోనూ ఫోటోగ్రాఫర్ గా మరియు వీడియో గ్రాఫర్ గా పనిచేసిన కే మధు ఆలోచించి తన స్నేహితులైన రాము శివ మణికంఠ లకు ఈ విషయాన్ని చెప్పి కర్నూలు నగరంలో భాగ్యనగర్ ఇంటర్నేషనల్ హోటల్ ఎదురుగా అంబికా డిగి ప్రింటింగ్ ప్రెస్ పేరుతో ఏర్పాటు చేయగా ఈ ప్రశ్న ఆ కాంప్లెక్స్ ఓనర్ విజయ్ కుమార్ ప్రారంభించారు అనంతరం మిత్రులు చేసిన సాహసాన్ని పలువురు వీడియో గ్రాఫర్ లు కొనియాడారు ఇలాంటి ఉన్నత ప్రమాణం తో ఏర్పాటుచేసిన అంబికా ప్రింటింగ్ ప్రెస్ వల్ల ఆల్బమ్ కోసం ఎక్కడికి వెళ్లకుండా కర్నూలు నగరంలోని ప్రింటింగ్ ఏర్పాటుచేసిన ఈ మిత్రులను పలువురు అభినందించారు ప్రధానంగా ఉన్నత ప్రమాణాలతో కూడిన మిషన్స్ ను కొని నేటి టెక్నాలజీ కి సరిపోయే విధముగా ఏర్పాటు చేసి వీడియో గ్రాఫర్ తను చేసిన పెళ్లి వీడియోలతో ఇక్కడికి వచ్చి అత్యంత నాణ్యతతో కూడిన ఆల్బమ్స్ తీసుకు పోయే లా చర్యలు మేనేజ్మెంట్ చేపట్టినట్టు వారు తెలిపారు ఈ సందర్భంగా యు టీవీ9 మేనేజ్మెంట్ కూడా అభినందించారు అలాగే ఈ టీవీ9 లో పని చేస్తున్నటువంటి ప్రముఖ యాంకర్ మాధవి వి కూడా ఆ మిత్ర బృందాన్ని అభినందించారు

## మండల పరిషత్ ప్రాధమికోన్నత పాఠశాల లో నాణ్యమైన భోజనం అందించాలి

### ఏ బి వీపీ



బద్వేలు ( విభారె) గురువారం నాడు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో రెడ్డికోటల గ్రామంలోని మండల పరిషత్ ప్రాధమికోన్నత పాఠశాలకు వెళ్లి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేయడం జరిగింది అలాగే విద్యార్థులతో కలిసి వారి యొక్క సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎబివిపి పోరుమామిళ్ల నగర కార్యదర్శి చంద్ర మాట్లాడుతు రెడ్డికోటల గ్రామంలోని మండల పరిషత్ ప్రాధమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఉడికి ఉడకని అన్నం మరియు నీళ్ల పచడి విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు మండల పరిషత్ ప్రాధమికోన్నత పాఠశాల సంబంధిత అధికారులు తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎబివిపి డిమాండ్ చేస్తుంది అలాగే విద్యార్థులకు మెనూ ప్రకారం అందవలసిన ఫలాలు అందడం లేదని విద్యార్థులు చెప్తున్నారు మండల పరిషత్ ప్రాధమికోన్నత పాఠశాల పరిస్థితి చాలా దారుణంగా ఉండడం ప్రభుత్వానికి సిగ్గు చేటు అన్నారు పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తున్నారు లేనిపక్షంలో విద్యార్థి ఉద్యమాలను చూస్తారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రామకృష్ణ,బాలాజీ,రవితేజ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుడు పై డిప్యూటీ డి ఈ ఓ విచారణ

కోసిగి ( విభారె) మోడల్ స్కూల్ లోని విద్యార్థినులపై అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్ ను సస్పెండ్ చేయాలని డిప్యూటీ డి ఈ ఓ శివ ప్రకాష్ రెడ్డి కి విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు విద్యార్థి సంఘం నాయకులు ఫిర్యాదు చేశారు బుధవారం కోసిగి లోని మోడల్ స్కూల్ కు సోషల్ ఉపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్ పై వచ్చిన ఆరోపణలపై డిప్యూటీ డీఈఓ విచారణ చేశారు నిర్లక్ష్యం వహించిన సమీరా రెడ్డి పై కూడా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరారు

# అది సూపర్ హిట్ మూవీనే .. అయినా నాకు నచ్చదంతే!



సాయిమాధవ్ బుర్రా .. పరిచయం అవసరం లేని పేరు. రచయితగా వరుస సినిమాలతో ఆయన ఫుల్ బిజీ. పాత్రకి తగినట్టుగా .. పాత్ర స్వభావానికి తగినట్టుగా .. సందర్భానికి తగినట్టుగా ఆయన చాలా గొప్పగా డైలాగులు రాస్తారని పేరు ఉంది. అలాగే పవర్ఫుల్ డైలాగులు రాయడంలోను .. సున్నితమైన ఒక చిన్న డైలాగ్ తోనే మనసును భారం చేయగలగడంలోను ఆయన సిద్ధహస్తుడు. ఇక సాంఘిక చిత్రాలతోనే కాదు .. పౌరాణిక .. జానపద .. చిత్రాలలో ఏ పాత్రకి ఎలాంటి మాటలు రాయాలనేది ఆయనకి బాగా తెలుసు. 'గౌతమీ పుత్ర శాతకర్ణి' నుంచి ఆయన మరింత బిజీ అయ్యారు.సాధారణంగా ఎవరైనా తాము పనిచేసిన సినిమాలలో ఏ సినిమా ఇష్టమని అడిగితే వాటిలో హిట్ అయిన ఒక సినిమా పేరు చెబుతారు. కానీ సాయిమాధవ్ బుర్రా మాత్రం అందుకు భిన్నమైన సమాధానం ఇచ్చాడు. అలా అని చెప్పేసి తాను పని చేసినవాటిలో ఫ్లాప్ అయిన సినిమా తనకి ఇష్టమని చెప్పలేదు. సూపర్ హిట్ అయిన సినిమా తనకి నచ్చలేదని నిర్మొహమాటంగా చెప్పాడు. ఆయన చెప్పిన ఆ సినిమా పేరే 'మళ్లీ మళ్లీ ఇది రాని రోజు. శర్వానంద్ - నిత్యామీనన్ జంటగా నటించిన ఈ సినిమాకి క్రాంతి మాధవ్ దర్శకత్వం వహించాడు. 2015లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది.ఈ సినిమాను గురించి సాయిమాధవ్ బుర్రా మాట్లాడుతూ .. "నేను వర్క్ చేసిన సినిమాలలో 'మళ్లీ మళ్లీ ఇది రాని రోజు' సినిమా నాకు ఎంత మాత్రం నచ్చదు. ఆ సినిమాలో నా మాటలకూ మంచి పేరు వచ్చింది. అయితే ఆ సినిమాలో మాటలు తప్ప మరేమీ ఉండదు. ప్రతి సన్నివేశంలో ఇద్దరు నిలబడి మాట్లాడుకుంటూ ఉంటారు. అలాంటప్పుడు డైలాగులు కాకుండా ఇంకా ఏం ఉంటాయి. నిజానికి నేను ఎంతో మనసు పెట్టి డైలాగులు రాశాను. ఆ డైలాగులు అంటే నాకు చాలా ఇష్టం .. కానీ అవి తప్ప అందులో మరేమీ లేదు. అందువల్లనే ఆ సినిమా నాకు నచ్చదు" అని చెప్పాడు. ఇక ఇటీవల విడుదలైన 'ఆర్ ఆర్ ఆర్' సినిమాకి సాయి మాధవ్ బుర్రానే సంభాషణలు అందించాడు. 'సీత కనిపించింది .. కళ్లు తెరిపించింది' .. 'ఆయన చేసేది ఉద్యోగం కాదు .. ఉద్యమం' .. 'నేను మల్లి కోసం పోరాడుతున్నాను .. నువ్వు మట్టి కోసం పోరాడుతున్నావు' .. 'భీమ్ .. భారతీయుల ప్రాణం కంటే విలువైన బుల్లెట్ ని తిరిగి ఇచ్చేయ్ .. గుండెల్లో దాచు కుంటాడు' వంటి డైలాగ్స్ గుర్తుండి పోతాయి. ఒక వైపున రాజమౌళి .. మరో వైపున విజయేంద్ర ప్రసాద్ కూడా సాయిమాధవ్ బుర్రా ప్రతిభను అభినందించడం విశేషం.

# 'గని' క్లైమాక్స్ కు అన్ని రోజులు పట్టిందా?




'బాహుబలి' తరువాత మన తెలుగు సినిమాకు దేశ వ్యాప్తంగా డిమాండ్ పెరిగింది. మార్కెట్ కూడా భారీ స్థాయిలో పెరిగింది. అంతే కాకుండా దేశ వ్యాప్తంగా వున్న ప్రేక్షకులు మన నుంచి సినిమా వస్తోందంటే ప్రత్యేక ఆసక్తిని చూపిస్తున్నారు. దీంతో మన వాళ్లు కూడా స్టోరీ డిమాండ్ ని బట్టి ఎలాంటి ప్రయోగాలు చేయడానికైనా వెనుకాడటం లేదు. అంతే కాకుండా ఇందు కోసం ఎక్కువ సమయంతో పాటు భారీ ఖర్చుకి కూడా వెనుకాడటం లేదు. పర్ ఫెక్షన్ కోసం ఎక్కువ టైమ్ తీసుకుని మరీ పక్కాగా పూర్తి పర్ ఫెక్షన్ తో కీలక ఘట్టాలని తెరకెక్కిస్తున్నారు.'గని' టీమ్ కూడా క్లైమాక్స్ సన్నివేశాల కోసం సరిగ్గా ఇదే పని చేసిందని తెలిసింది. వివరాల్లోకి వెళితే.. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన తాజా చిత్రం 'గని'. బాక్సింగ్ డ్రామా నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రంలో హీరో బాక్సర్ గా నటించారు. కిరణ్ కొర్రపాటి దర్శకుడిగా పరిచయం అవుతన్న ఈ చిత్రాన్ని ఏప్రిల్ 8న వరల్డ్ వైడ్ గా విడుదల చేస్తున్నారు. బాలీవుడ్ సుందరి సయీ మంజ్రేకర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ సునీల్ శెట్టి కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర జగపతిబాబు కీలక పాత్రల్లో నటించారు.సిద్దు ముద్దతో కలిసి స్టార్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ తనయుడు అల్లు బాబీ ఈ మూవీని నిర్మించారు. ఈ మూవీ క్లైమాక్స్ సన్నివేశాల చిత్రీకరణ కోసం టీమ్ 60 రోజులు కేటాయించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ట్రిపుల్ ఆర్ లోని ఇంటర్వెల్ సీన్ కోసం రాజమౌళి దాదాపు 65 రోజుల సమయం తీసుకుంటే 'గని' క్లైమాక్స్ సన్నివేశాల చిత్రీకరణకు 60 రోజులు కేటాయించడం హాట్ టాపిక్ గా మారింది. క్లైమాక్స్ మొత్తం బాక్సింగ్ రింగ్ లోనే సాగుతుందట.అయితే 30 రోజులు ప్రత్యేక శిక్షణ కోసం కేటాయించిన చిత్ర బృందం ఆ తరువాత షూటింగ్ కోసం మరో 30 రోజులు కేటాయించడం విశేషం. ట్రిపుల్ ఆర్ తరువాత ఓ కీలక ఘట్టం చిత్రీకరణ కోసం 60 రోజులు కేటాయించిన చిత్రంగా 'గని' రికార్డు సాధించిందని హీరో వరుణ్ ప్రత్యేకంగా శిక్షణ తీసుకుని మరీ నటించిన క్లైమాక్స్ ఘట్టాలు సినిమాకు ప్రధాన హైలైట్ గా నిలుస్తాయని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.హీరో వరుణ్ తేజ్ కెరీర్ లోనే బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా నిలవనున్న ఈ చిత్రంలోని క్లైమాక్స్ కోసం మొత్తం ఏడు ఫైట్ లని డిజైన్ చేశారట. నాలుగు ఫైట్స్ బాక్సింగ్ రింగ్ లో వుండగా మరో మూడు కామన్ ఫైట్స్ గా చెబుతున్నారు.హెవీ యాక్షన్ సీన్స్ కారణంగానే టీమ్ కి 30 రోజులు ట్రైనింగ్ కోసం మరో 30 రోజులు ఫైట్స్ షూటింగ్ కోసం పట్టిందని ఇవి సినిమాకు ప్రధాన హైలైట్స్ గా నిలుస్తాయని చెబుతున్నారు. కాగా బాక్సింగ్ డ్రామాగా రూపొందిన ఈ చిత్రం కోసం హీరో వరుణ్ తేజ్ కంప్లీట్ స్పోర్ట్స్ మెన్ బాక్సర్ గా తనని తాను మార్చుకుని నటించడం విశేషం.

# బాలయ్యతో అనిల్ రావిపూడి మల్టీస్టారర్ నిజమెంత?

టాలీవుడ్ లో మునుపెన్నడూ చూడని ఊహించని క్రేజీ కాంబినేషన్ లు సెట్టవుతున్నాయి. 'ట్రిపుల్ ఆర్' లో రామ్ చరణ్ ఎన్టీఆర్ కలిసి నటించారు. ఇది చాలా సర్ ప్రైజింగ్ గా అనిపించింది. ప్రేక్షకులకు ఓ కొత్త ఫీల్ ని కలిగించింది. కాంబినేషన్ కొత్త గా వుండటంతో ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద వరల్డ్ వైడ్ గా రికార్డుల మోత మోగిస్తోంది. ఈ మూవీకి ముందు 'భీమ్లానాయక్' కూడా ఇద్దరు స్టార్ లతో ఆకట్టుకున్న విషయం తెలిసిందే. ఇందులో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కీలక పాత్రలో మెయిన్ హీరోగా నటించగా రానా కీలక పాత్రలో కనిపించారు.ఇటీవల విడుదలైన ఈ చిత్రం కూడా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించి రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టింది. ఇదే పంథాలో మరికొన్ని చిత్రాలు తెలుగులో రూపొందుతున్నాయి కూడా. మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'వాల్తేరు వీరయ్య' చిత్రంలో మాస్ మహారాజా రవితేజ కీలక అతిథి పాత్రలో నటిస్తున్నారు. బాబీ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్



నిర్మిస్తోంది. ఈ మూవీతో పాటు త్వరలో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ యంగ్ హీరో సాయి ధరమ్ తేజ్ కలిసి ఓ రీమేక్ మూవీలో కలిసి నటించబోతునన్న విషయం తెలిసిందే.తమిళంలో సముద్రఖని నటించి దర్శకత్వం వహించిన 'వినోదాయ సితం' మూవీని ఆయన డైరెక్షన్ లోనే రీమేక్ చేయబోతున్నారు. త్రివిక్రమ్ పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ జీ స్టూడియోస్ తో కలిసి పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ నిర్మించబోతోంది. ఈ నేపథ్యంలో మరో క్రేజీ కాంబినేషన్ కూడా తెరపైకి రానుందంటూ వార్తలు వినిపిస్తున్నాయి. అదే నందమూరి బాలకృష్ణ - మాస్ మహారాజా రవితేజ కాంబినేషన్.వీరిద్దరి కలయికలో అనిల్ రావిపూడి ఓ భారీ మల్టీస్టారర్ మూవీని చేయబోతున్నారంటూ వార్తలు వినిపిస్తున్నాయి. గత కొంత కాలంగా బాలకృష్ణతో సినిమా చేయాలని అనిల్ రావిపూడి ప్లాన్ చేస్తున్నారు. అది ఇప్పటికి సెట్టయినట్టుగా చెబుతున్నారు. అయితే ఇది సోలో హీరో మూవీ కాదని బారీ మల్టీస్టారర్ మూవీ అని ఫిల్మ్ సర్కిల్స్ లో వినిపిస్తోంది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం వుందని కూడా చెబుతున్నారు.అయితే కొంత మంది మాత్రం రవితేజ తో బాలయ్య మల్టీస్టారర్ మూవీ ఏంటీ? ..ఇది ఫేక్ న్యూస్ అయ్యే అవకాశాలే ఎక్కువగా వున్నాయని ఓ వర్గం చెబుతోంది. ఇటీవల నందమూరి బాలకృష్ణ హోస్ట్ గా వ్యవహరించిన 'అన్ స్టాపబుల్ విత్ ఎన్ బీకె' షోలో రవితేజ పాల్గొన్న విషయం తెలిసిందే. దర్శకుడు గోపీచంద్ మలినేని తో కలిసి ఈ షోలో రవితేజ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాలకృష్ణ రవితేజల మధ్య గత కొన్నేళ్లుగా నలుగుతున్న ఓ వార్త పై ఇద్దరూ క్లారిటీ ఇచ్చారు కూడా. దీంతో వీరిద్దరు కలిసి నటించినా ఆశ్చర్యం లేదని బాలయ్య - రవితేజల మల్టీస్టారర్ వార్త నిజమైనా ఆశ్చర్యం లేదని మరి కొంత మంది చెబుతున్నారు. ఏది ఏమైనా అధికారికంగా అనిల్ రావిపూడి ప్రకటించే వరకు వేచి చూడాల్సిందే.

# ఢిల్లీ జట్టుకు గుడ్‌న్యూస్.. యార్కర్ల కింగ్ రానున్నాడు!



ఐపీఎల్-2022లో భాగంగా లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌కు ముందు ఢిల్లీ క్యాపిటల్స్‌కు గుడ్ న్యూస్ అందింది. గాయం కారణంగా జట్టుకు దూరమైన దక్షిణాఫ్రికా స్టార్ పేసర్ అన్రిచ్ నార్జ్టే లక్నోతో మ్యాచ్‌కు అందుబాటులో ఉండనున్నాడు. గత ఐదు నెలల నుంచి గాయంతో బాధపడుతున్న నార్జ్టే పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్లు తెలుస్తోంది.అయితే ఈ ఏడాది సీజన్ ఆరంభంలోనే జట్టుతో చేరినప్పటికీ.. తొలి రెండు మ్యాచ్‌లకు దూరంగా ఉన్నాడు. మరో వైపు పాకిస్తాన్ పర్యటన కారణంగా ఐపీఎల్-2022 ఆరంభ మ్యాచ్‌లకు దూరమైన ఆసీస్ స్టార్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ కూడా ఈ మ్యాచ్‌తో తిరిగి జట్టులోకి రానున్నాడు. ఈ విషయాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ అసిస్టెంట్ కోచ్ షేన్ వాట్సన్ ధృవీకరించాడు."డేవిడ్ వార్నర్ తన క్వారంటైన్‌ను పూర్తి చేసుకున్నాడు. కాబట్టి మా తదుపరి మ్యాచ్‌కు అతడు ఖచ్చితంగా అందుబాటులో ఉంటాడు. ఇది మాకు నిజంగా గుడ్‌న్యూస్. అదే విధంగా అన్రిచ్ నార్జ్టే కూడా ఫిట్‌నెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాడు. కాబట్టి అతడు కూడా ఈ మ్యాచ్‌కు అందుబాటులో ఉంటాడు అని" షేన్ వాట్సన్ పేర్కొన్నాడు. ఇక డివై పాటిల్ స్టేడియం వేదికగా గురువారం(ఏప్రిల్7)న లక్నో సూపర్ జెయింట్స్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ తలపడనుంది.తుది జట్లు (అంచనా)లక్నో సూపర్ జెయింట్స్: కేఎల్ రాహుల్ (కెప్టెన్), క్వింటన్ డి కాక్ (వికెట్ కీపర్), మనీష్ పాండే, కైల్ మైయర్స్, దీపక్ హుడా, ఆయుష్ బడోని, కృనాల్ పాండ్యా, జాసన్ హోల్డర్, ఆండ్రూ టై/దుష్మంత చమీర, రవి బిష్ణోయ్, అవేష్ ఖాన్.ఢిల్లీ క్యాపిటల్స్: పృథ్వీ షా, డేవిడ్ వార్నర్, మన్‌దీప్ సింగ్, రిషబ్ పంత్ (కెప్టెన్), లలిత్ యాదవ్, రోవ్‌మన్ పావెల్, శార్దూల్ ఠాకూర్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, అన్రిచ్ నార్జ్టే, ముస్తాఫిజుర్ రెహమాన్

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**